WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, మార్చి 11, 2025 | సంపుటి - 21 | సంచిక 174 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## గ్రూప్-1 మెయిన్స్ ప్రొవిజనల్ మార్కులు విడుదల

**హైదరాబాద్, నినాదం:** ఎట్టకేలకు తెలంగాణ గ్రూప్–1 పరీక్షల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మెయిన్స్ పరీక్షల ప్రొవిజనల్ మార్కులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు లాగిన్ వివరాలతో మార్కులు చూసుకోవచ్చని పేర్కొంది. 563 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్ చివరి వారంలో గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు జరగ్గా.. 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు.



ఫోన్ ట్యాపింగ్ కేసులో
## తీర్పు వాయిదా

**హైదరాబాద్, నినాదం:** ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ముందస్తు బెయిల్ కోరుతూ రాధాకిషన్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. తీర్పును కోర్టు వాయిదా వేసింది.





# కేసీఆర్‌ను కుర్చీల్లోంచి దించింది నేనే

కిషన్‌రెడ్డి, కేసీఆర్, కేటీఆర్‌పై సీఎం విమర్శల దాడి

### పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే

*పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా రావటానికి తానే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు.*

### కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు

- కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తా లేదు
- తెలంగాణ కోసం ఎన్నిసార్లూ అయినా ఢిల్లీకి వెళ్తా
- చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,మార్చి10(నినాదం):**

కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అని సీఎం రేవంత్ అన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు.

వివరాలు 2లో..

- ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు
- అందుకే కేంద్రం సాయం కోరుతున్నాం
- మోడీ ఇచ్చిన హామీ మేరకు నిధులు అడుగుతున్నం
- 39సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీ వెళతాం
- అవసరమైతే ఢిల్లీలో ధర్నాకైనా వెనకాడం
- మూసీకి నిధులు తెలస్తే కిషన్‌రెడ్డికి సన్మానం
- మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ వెల్లడి

# రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు

ఆయన వల్లే కోవర్టుల టాపిక్ తెచ్చిన రాహుల్

### తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయ్

### అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం

- గతంలోనే దాసోజుకు ఎమ్మెల్సీ ఇద్దాం అనుకున్నాం.. బీజేపీ అడ్డుకుంది
- అబద్ధాలతో పాలనను సాగించలేం
- ఫార్ములా కేసులో మళ్లీ నోటీసులు వచ్చే అవకాశం
- మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,మార్చి10(నినాదం):**

రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో పనిపోయిందని.. అక్కడ ఎవరూ రేవంత్‌రెడ్డిని ఖాతరు చేయడం లేదని.. ఆయన గురించి తెలిసినందువల్లే రాహుల్‌గాంధీ కోవర్టుల టాపిక్ తీసుకొచ్చారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడారు... దాసోజు శ్రవణ్‌ను గతంలోనే టీఆర్ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్ఎస్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు. ▸▸తరువాయి2లో

అబద్ధాలతో పాలన ఎక్కువకాలం సాగించలేమని.. దానిని ప్రజలు గ్రహించినప్పుడు మూల్యం తప్పదని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని పేర్కొన్నారు. తమకు ఉన్న బలంతోనే ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్నామని తెలిపారు. అప్పుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పదేపదే అబద్ధాలు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇంకా ఎన్నేళ్లు అబద్ధాలు చెబుతారని రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పార్టీకి ద్రోహం చేస్తున్నారని మావోయిస్టుల లేఖ

- అటవీ సంపదను దోచుకునేందుకే ఆపరేషన్ కగార్
- ఆపరేషన్ కగార్‌ను ఆపాలని డిమాండ్



2

## రూ.1.95 లక్షల కోట్ల పన్ను ఎగవేత

ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడి



**న్యూఢిల్లీ, నినాదం:** ఈ ఆర్థిక సంవత్సరానికి గాను జనవరి నెల వరకు రూ.1.95 లక్షల కోట్ల పన్ను ఎగవేతలు గుర్తించామని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్ సభలో వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను జనవరి వరకు.. 25,397 పన్ను ఎగవేత కేసులు నమోదయ్యాయని తెలిపారు. ▸▸తరువాయి2లో



ఇందిరమ్మ ఇండ్లకు వచ్చిన
## దరఖాస్తులను పరిశీలించాలి

రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో..

**హైదరాబాద్, నినాదం:** జనవరి మూడవ వారంలో నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.



## పంటల పరిరక్షణే ప్రభుత్వ కర్తవ్యం

- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- చేతికొచ్చిన పంటను కాపాడేందుకు రంగంలోకి దిగాలి
- అధికార యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలి
- నీటి వనరులు చివరి కంటూ అందేలా చూడాలి
- విద్యుత్ సరఫరాకు డోకా లేదు
- అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలి
- క్షేత్ర స్థాయిలో వాస్తవాలు బాహ్య ప్రపంచానికి వివరించాలి
- వీడియో కాన్ఫరెన్స్ లోమంత్రులు ఉత్తమ్, తుమ్మల, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

2లో..

## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

పన్నులు తగ్గించాలని
## కోరకండి

- అలా చేస్తే సంక్షేమం ఆగిపోతుంది
- పారిశ్రామ వర్గాలకు నితిన్ గడ్కరీ సూచన



2లో..

**న్యూఢిల్లీ, నినాదం:** జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పరిశ్రమ వర్గాలకు సూచించారు. పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరం అన్నారు. కాబట్టి..జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కోరారు. ఒకవేళ పన్నులు తగ్గిస్తే.. మరింత తగ్గించాలని కోరతారని, ఇది మనుషుల మనస్తత్వమని ఆయన వ్యాఖ్యానించారు.

ముగిసిన ఎమ్మెల్సీ
# ఎన్నికల నామినేషన్లు

- నేడు నామినేషన్ల పరిశీలన..13న ఉపసంహరణ
- రెండు తెలుగు రాష్ట్రాల్లో పది స్థానాలకు ఎన్నిక
- పోటీ లేకపోవడంతో ఏకగ్రీవం అయ్యే అవకాశం





నామినేషన్ వేసిన విజయశాంతి, బీఆర్ఎస్ అభ్యర్థిగా దాసోజ్ శ్రవణ్ నామినేషన్

> రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. స్వీకరణకు చివరి తేదీ కావడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది.

**హైదరాబాద్/అమరావతి :**

తెలంగాణలోని 5, ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మంగళవారం నామినేషన్ల పరిశీలన జరుగనుంది. నామినేషన్లను పరిశీలించాక, ఈ నెల 13న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీ. అయితే విపక్షం నుంచి పోటీ లేనందున ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గ మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్ పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఇందులో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎగె మల్లేశం గత ఏడాదే కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా రియాజుల్ ▸▸తరువాయి2లో





పెద్దపల్లి కలెక్టరు కార్యాలయ ఆవరణలో మీడియాతో మాట్లాడుతున్న కౌశికహరి

# కోర్టు పేరుతో కొల్లగొడుతుండ్రు

### కలెక్టరు గారూ సర్కారు సంపదను కాపాడండి

- ముర్మూరు మట్టి రవాణా పూర్తి అక్రమం
- దొంగలని తేలినా మళ్లీ అప్పజెప్పిండ్రు
- ఆపకుంటే ఆందోళనలకు దిగుతాం
- బీఆర్ఎస్ నేత కౌశికహరి

**పెద్దపల్లి రూరల్, మార్చి3(నినాదం):**

కోర్టురివిజను పేరుతో కొల్లగొడుతున్న రూ 04 కోట్ల జాతి సంపదను కాపాడాలని బీఆర్ఎస్ నేత కౌశికహరి కలెక్టర్ను కోరారు. జిల్లాలోని అంతర్గాం మండలం ముర్మూరు చెరువు బ్లాక్ కాటన్ సాయిల్ దోపిడీకి గురవుతున్న విషయంలో సోమవారం ఆయన కలెక్టరుకు ఫిర్యాధు చేసారు. ఆయన అందుబాటులో లేకపోవటంతో పత్రాన్ని ఏఓ శ్రీనివాస్ కు అందజేసారు. అనంతరం హరి కార్యాలయ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. ముర్మూరు చెరువుకు సంబంధించి గల రెండు ఏజెన్సీల బాధ్యులు చెల్లించిన రాయల్టీకి ఐదు రెట్లు సాయల్ ముందే తీసారన్నారు.దీనిపై వచ్చిన అనేక ఆరోపణలమేరకు సంబంధిత అధికారులు పిట్ సర్వే చేయగా, అది నిజమని తేలిందన్నారు. దాని ప్రకారం తగిన ఫెనాల్టీ వేసి బ్లాక్ లో పెట్టాల్సిందిపోయి కోర్టు రివిజను డ్రామాకు తెరలేపి మళ్లీ దోపిడీ మొదలెట్టారన్నారు.అధికారుల పర్యవేక్షణ,ఎలాంటి కనీస వేబిల్లులు లేకుండా గంపగుత్తగా వేలాది టన్నుల మట్టిని రాత్రీపగలు వందలారీల్లో ఎత్తుకెళుతున్నారని ఆరోపించారు. ఇది అత్యంత విధ్వంసమని ,వెంటనే ఆపకపోతే బీఆర్ఎస్ పార్టీ పక్షాణ ఆందోళనలు, ధర్నాలు చేపడతామని హరి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ శ్రేణులు పెద్దపల్లి పట్టణ అధ్యక్ష్యులు ఉప్పు రాజ్ కుమార్,మద్దికుంట శంకర్, నిమ్మరాజుల రవి,గంగ ప్రసాద్, మహేష్, ముత్యం లక్ష్మణ్, వంశీ,రవి తేజ, సతీష్, ఎం శ్రీనివాస్,బి సతీష్, రమేష్, సుధాకర్,ప్రసాద్, మ ల్లేష్, తిరుతి, రాజ య్య, శ ంక ర్ నాయక్,నరేష్ తదితరులు ఉన్నారు.



ముర్మూరులోని భారీ డంపు నుండి తరలిస్తున్న మట్టి

# కేసీఆర్‌ను కుర్చీల్లోంచి దించించి నేనే..

**మొదటిపేజీ తరువాయి**

కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా.. మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు.. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు. అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు.. తెలంగాణ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత .. తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..? చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలుకాలేదని తిప్పికొట్టారు. గతంలోనే పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు.. చావులను కూడా రాజకీయాలకు



వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

**అవసరమైతే ఢిల్లీలో ధర్నాకైనా వెనకాడం**

ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని.. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకే నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం చెప్పారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీ పోతాం.. తప్పేంటని సీఎం ప్రశ్నించారు. సందర్భం వస్తే నిధుల విషయంలో ఢిల్లీలోనైనా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎల్పీలో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.'తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భయపెడతారనే ప్రభుత్వానికి బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించడంలేదని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మనోహర్ లాల్ ఖట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. ఆర్ఆర్ఆర్ ఇచ్చామని మోదీ అన్నారని, అదే ఇవ్వమంటున్నామని రేవంత్ అన్నారు. 'జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోంది..కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడనిధ్వజమెత్తారు. ప్రాజెక్టులు ముందుకెళ్లకుండా అడ్డుకుంటోంది బిజెపి ఎంపిలేనని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తానని రేవంత్ సవాల్ చేశారు. అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే కిషన్ రెడ్డి రాలేదని ఆరోపించారు. తెలంగాణకు కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకుని వచ్చానని, కులగణన ప్రభావం వల్లే అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇచ్చాయన్నారు. మెట్రో తెచ్చానన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినే నిధులు అడుగుతున్నాం. ఎన్‌హెచ్ భూసేకరణకు అడ్డు పడుతున్నది ఈటల రాజేందర్ కాదా? భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నప్పుడు మాతో కదా చర్చించాలి. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కిషన్ రెడ్డి ఎందుకు రాలేదు. కేసీఆర్ బాధపడుతారని కిషన్‌రెడ్డి రాలేదా? పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సమీక్ష పెడితే ఎందుకు రాలేదు? ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాజెక్టులు తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు. హైదరాబాద్ అభివృద్ధిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలని మేం భావిస్తున్నాం. రాష్ట్రానికి నిధులు రాకూడదని భారాస చూస్తోంది. రాష్ట్రాభివృద్ధి, కేంద్ర నిధులపై చర్చకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సిద్ధం కావాలి. చర్చకు నేను, భట్టి విక్రమార్క రావడానికి సిద్ధంగా ఉన్నాం. అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తాం అని అన్నారు. భారాస హయాంలో పదేళ్లలో ప్రాజెక్టులు కట్టిఉంటే.. ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు. మందకృష్ణ మాదిగ అంటే నాకు గౌరవం ఉంది. పోటీ పరీక్షల ఫలితాలకు.. రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదు. మందకృష్ణ భాజపా నేతలా మాట్లాడితే ఎలా? గతంలో ఎప్పుడో వచ్చిన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గకరణ అంశం వర్తించదు.

**'నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని. కేసీఆర్‌ను ఓడించింది నేను. కేసీఆర్‌ను గుండుసున్నా చేసింది నేను. కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేను. అడ్డగోలుగా మాట్లాడడంలో కేసీఆర్‌కు మించినవాళ్ళు ఎవరున్నారు.**

కేటీఆర్ స్థాయి ఏంటి. కేసీఆర్‌కు బలుపు తప్ప ఏముంది. తండ్రీ కొడుకులకు బలుపు తప్పా ఏముంది.అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. వాళ్ళు మూసేసిన ధర్నా చౌక్ మేం తెరిచామన్నారు. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటామని.. సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని వెల్లడిరచారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. జీతభత్యాలు తీసుకొని పని చేయని వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. పార్టీ నిర్ణయాలు ప్రెసిడెంట్ తీసుకుంటారని.. అభ్యర్థుల ఎంపిక విషయంలో పూర్తి స్వేచ్ఛ పార్టీ అధ్యక్షుడికి ఉంటుందని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాధపడాలని.. ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా అని అన్నారు. రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఈ తలనొప్పులు ఉండకపోయేదన్నారు. ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నాలు పెట్టింది ఎవరన్నారు. కరువు వస్తే ఇంత పంట పండుతుందా అని అన్నారు.

## రూ.1.95 లక్షల కోట్ల పన్ను ఎగవేత

మంత్రి. గత ఐదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వ అధికారులు గుర్తించిన మొత్తం జీఎస్టీ ఎగవేత కేసుల సంఖ్య 86,711గా ఉందని.. వీటి మొత్తం విలువ రూ.6.79 లక్షల కోట్లకు పైగా ఉందని మంత్రి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి వరకు, నమోదైన ఎగవేత కేసుల సంఖ్య 25,397 కాగా.. మొత్తం విలువ రూ.1,94,938 కోట్లుగా ఉందని మంత్రి తెలిపారు. అదే సమయంలో, పన్ను ఎగవేత కేసులలో రూ.21,520 కోట్ల వాలంటరీ డిపాజిట్ అయ్యిందని తెలిపారు. 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఐటీసీ మోసాల కేసులు 13,018 కాగా.. వీటి మొత్తం విలువ రూ.46,472 కోట్లుగా ఉందని తెలుస్తోంది. వీటిలో రూ.2,211 కోట్ల వాలంటరీ డిపాజిట్ జరిగిందని తెలిపారు మంత్రి పంకజ్ చౌదరి. జీఎస్టీ ఇన్వెస్టిగేషన్ వింగ్ డేటా ప్రకారం, 2023–24 ఆర్థిక సంవత్సరంలో, 20,582 ఎగవేత కేసులు నమోదు కాగా.. వీటి మొత్తం విలువ రూ.2.30 లక్షల కోట్లు అని తెలుస్తోంది. 2022–23 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఎగవేత విలువ రూ. 1.32 లక్షల కోట్లు కాగా.. 2021–22లో రూ. 73,238 కోట్లు, 2020–21లో రూ. 49,384 కోట్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జీఎస్టీ పన్ను ఎగవేతలు నివారించడానికి కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పంకజ్ చౌదరి అన్నారు.



## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి**

హైదరాబాద్ :

ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బ్జడెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి

సోమవారం నాడు సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రిగారు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ద ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపి గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ జనవరి 26వ తేదీన మోడల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేసిన 562 గ్రామాల్లో ఎదురైన పరిస్థితులు, మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని ఇప్పటివరకు ఎదురైన సమస్యలను అంచనావేసి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. అర్హతగల లబ్దిదారులను గుర్తించడంలో పకడ్బందీగా వ్యవహరించాలి. వీలైనంత మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నాకూడా అనర్హులని తేలితే వాటిని రద్దుచేస్తామని ప్రకటించారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసిన సమయంలోనే వారి అర్హతలను నిర్ధారించగలగాలి, దీనివలన సమయంతోపాటు అర్హులకు న్యాయం జరుగుతుంది. అర్హతలేని వారు లబ్దిదారుల జాబితాలో చేరకుండా ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలి. అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన వారు ఇండ్లు పొందలేదని ఫిర్యాదులు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి. ఇండ్ల మంజూరులో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిరుపేదలు ఎదురు చూస్తున్నారు. వారి ఆశలకు అనుగుణంగా అధికారులు పనిచేసి అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి పారదర్శకంగా జాబితాను తయారు చేయాలి. ఏదశలోనూ అనర్హులకు మంజూరు చేశామన్న మాటే రాకూడదు.




## ఫోన్ ట్యాపింగ్ కేసులో తీర్పు వాయిదా

గతంలో చక్రధర్‌గౌడ్ ఫిర్యాదుతో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్‌పై పంజాగుట్టలో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌పై ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని రాధాకిషన్ రావు వేసిన పిటిషన్‌పైన సుదీర్ఘ వాదనల తర్వాత ఈరోజు వాదనలు ముగిశాయి. తీర్పును న్యాయస్థానం వాయిదా వేసింది. చక్రధర్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాధాకిషన్‌రావుతో పాటు మాజీ మంత్రి హరీష్ రావు సహా పలువురిపై కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ రాధాకిషన్ రావు తన వాదనలు వినిపించారు. కానీ ముందస్తు బెయిల్ ఇవ్వొద్దంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఈ కేసులో విచారణ జరపాలని, చాలా ఆధారాలను సేకరించాల్సి ఉంటుందని, కీలక అంశాలు వెలుగులోకి రావాలని ఈ క్రమంలో రాధాకిషన్‌కు బెయిల్ ఇవ్వొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరు వాదనలు విన్న కోర్టు తీర్పును వాయిదా వేసింది. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసు మొదటి ఎఫ్ఐఆర్‌లో జ్యుడిషియల్ రిమాండ్ నుంచి కొద్దిరోజుల క్రితమే రాధాకిషన్ బెయిల్‌పై బయటకు వచ్చారు. దీంతో రెండో కేసుకు సంబంధించి తనకు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు పూర్తి కాగా.. న్యాయస్థానం తీర్పు ఎలా ఉండబోతంది అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

## పార్టీకి దోహం చేస్తున్నారని మావోయిస్టుల లేఖ

**ఛత్తీస్‌గడ్, నినాదం:**

అటవీ సంపదను కేంద్ర ప్రభుత్వం దోచుకునేందుకు ఆపరేషన్ కగార్‌ను తీసుకొచ్చిందని మావోయిస్టులు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సౌత్ బస్తర్ డీ.వీ.సీ.ఎం సభ్యు డు మోడీయం దినేష్ అతని భార్య కళ పార్టీ డబ్బుతో పారిపోయి పోలీసులకు లొంగిపోయారు. ఇరవై ఏళ్ల ఉద్యమ జీవితంలో ఉన్న దినేష్ పార్టీకి ద్రోహం చేశారని మావోయిస్టులు లేఖలో ప్రస్తావించారు. తీవ్రమైన అణచివేతకు గురైన వారు శత్రువుకు లొంగిపోతారని మావోయిస్టులు తెలిపారు. త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని 'ఆపరేషన్ కగార్' యుద్ధాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. సౌత్ సబ్ జోనల్ బ్యూరో పేరుతో మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. కాగా.. దండకారణ్యం, ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని గత కొంత కాలంగా మావోయిస్టులు కోరుతున్న విషయం తెలిసిందే. దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను, ఆదివాసీలను కేంద్ర ప్రభుత్వం హత మారుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని మావోయిస్టులు డిమాండ్ చేశారు. అడవుల్లో జీవిస్తున్న ఆదివాసీలను వెళ్లగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, అడవుల్లో ఆదివాసీలకు మావోయిస్టులు అండ అని అన్నారు. ఆదివాసీలను లేకుండా చేసి అడవుల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపదను బహుళజాతి సంస్థలకు అమ్ముకోవడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, దీనిని ప్రజలు, మేధావులు తిప్పికొట్టాలని మావోయిస్టులు పిలుపునిచ్చారు.

## పన్నులు తగ్గించాలని కోరకండి

తాము కూడా పన్నులు తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నామని..కానీ దాని వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి..పేదల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ దార్శనికత అని మంత్రి అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలోపు 9 శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు. చైనాలో లాజిస్టిక్స్ ఖర్చు 8 శాతం ఉండగా.. యూఎస్, ఐరోపా దేశాల్లో 12 శాతం ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు

పట్టుబట్టి బీజేపీ ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కామెంట్స్ చేశారు. వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీఆర్ పేరిట రేవంత్ రెడ్డి భారీ కుంభకోణానికి తెర లేపబోతున్నారని.. వెంటనే దీనిమీద శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఎం ఇంత స్థాయిలో డబ్బులు సంపాదించడం తెలియదేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని అన్నారు. గవర్నర్ అడ్రెస్ కార్యక్రమంలో కూడా అటెండ్ అవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి తాము చాలన్నారు. 'ఒక లీడర్‌గా , మాజీ మంత్రిగా, కేసీఆర్ బిడ్డగా, ఆయన అభిమానిగా.. నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు ఈ చిల్లర గాళ్ళ ముందుకు రావాల్సిన అవసరం లేదు. కేసీఆర్ వస్తారా లేదా అన్నది ఆయన వ్యక్తిగతం' అని చెప్పుకొచ్చారు. బీజేపీ సోషల్ మీడియాలో ఎక్కువ.. సొసైటీలో తక్కువ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాలో ఆర్ఆర్‌టాక్స్ నడుస్తోందన్న మోడీ ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిమీద మోడీకి ఎందుకు అంత ప్రేమ అని నిలదీశారు. కిషన్ రెడ్డి నిస్సహాయుడన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై తమ పార్టీ పునరాలోచనలో పడిరదని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

**అబద్ధాలతో పాలనను సాగించలేం**

బడ్జెట్ సమావేశాల తీరు కూడా అబద్ధాలు, బుకాయింపులతోనే సాగుతుందని ఆరోపించారు. ఫార్ములా ఈ కార్ రేసులో మళ్లీ తనకు నోటీసులు ఇస్తారని అభిప్రాయపడ్డారు. ఈ నెల 16వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి.. 17వ తేదీన తనకు నోటీసులు ఇస్తారని అన్నారు. తనను విచారణకు పిలిచి నాటకాలు ఆడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్ రేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసే అని పునరుద్ఘాటించారు. ఫార్ములా ఈ కార్ రేసుకు రూ.45 కోట్లు ఖర్చు చేస్తే తప్పు అని అన్నారని కేటీఆర్ అన్నారు. మరి అందాల పోటీలకు రూ.200 ఖర్చు ఎలా చేస్తారని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఏం లాభం వస్తుందని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ మొగోడు ఒలింపిక్స్ పెడతానంటున్నాడని.. అందుకు రూ.లక్ష కోట్లు అవసరమవుతాయని తెలిపారు. బీసీలపై అంత ప్రేమ ఉంటే ఢిల్లీలో జంతర్ మంతర్‌లో కూర్చొని ఆమరణ దీక్ష చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

# పంటల పరిరక్షణే ప్రభుత్వ కర్తవ్యం

చేతికొచ్చిన పంటను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

సాగునీటి విషయంలో అసత్య ప్రచారాలు ఎక్జువ ఔతున్నాయని ఈ విషయంలో నీటిపారుదల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను ప్రజలకు సోదాహరణంగా వివరించాలని ఆయన అధికారులను ఆదేశించారు సోమవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయం నుండి సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,రాష్ట్ర వ్యవసాయ శాఖా కార్యదర్శి రఘునందన్ రావు టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్ సి.యం.డి ముషారఫ్ తదితరులతో కలసి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,వ్యవసాయ శాఖాధికారులు ,విద్యుత్ శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ పంట మరో 15 రోజుల్లో చేతికి రానున్నందున ఆయా జిల్లాల అధికారులు సమన్వయంతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతాంగానికి తోడ్పాటు నందించాలని ఆయన సూచించారు. యాసంగి పంటకు సాగు నీరు చివరికంటూ అందించేందుకు నీటిపారుదల శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

విద్యుత్ సరఫరాలో ఇప్పటి వరకు ఎటువంటి అవాంతారాలు లేవని ఆయన ప్రకటించారు.కాలువల నీటి సరఫరా అంశంలో ఎప్పటికప్పుడు విద్యుత్ శాఖాధికారుల సహ కారాన్ని తీసుకోవాలన్నారు వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో నిజ నిజాలు తెలుసుకోకుండా పంట నష్టం గురించి జరుగుతున్న ప్రచారం సత్య దూరమన్నారు. బోర్లు ఎండి పోవడమో,మోటార్లు కాలి పోవడం వంటి పరిణామాలతో పంట నష్టం జరుగుతుందంటూ జరుగుతున్న అసత్య ప్రచారాన్ని రాజకీయంగా వినియోగించుకునేందుకు కొన్ని శక్తులు రంగంలోకి దిగాయన్నారు. ఇటువంటి విషయంలో అధికారులు తక్షణమే రంగంలోకి దిగి నివారణ చర్యలు చేపట్టాలన్నారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం రబీ పంట విషయంలో ప్రభుత్వ యంత్రాంగాన్నిఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా సమగ్ర సమాచారం తెప్పిస్తున్నామన్నారు.

అందులో భాగంగానే నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుని అన్నపూర్ణ సాగర్ నుండి రంగనాయక సాగర్ కు 1.5 టి.యం.సి నీటిని విడుదల చేయడంతో పాటు పంప్ హౌజ్ ల మరమ్మతులు చేపట్టినట్లు ఆమె వివరించారు.

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు

హసన్ మజ్లిస్ నేత కాగా, మిగిలిన ముగ్గురు బీఆర్ఎస్ నేతలు. అటు ఏపీలో జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో తెలంగాణలో ఐదు, ఏపీలో ఐదు స్థానాలకు ఇప్పటికే నోటిషన్ విడుదలైంది. ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో జనసేన తరపున నాగబాబు, టీడీపీ తరపున బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మ, బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు పేర్లను ఖరారు చేశారు. ఇప్పటికే నాగబాబు నామినేషన్ వేయగా.. మిగిలిన నలుగురు అభ్యర్థులు ఈరోజు అసెంబ్లీ కమిటీ హాలులో నామినేషన్ వేశారు. పొత్తులో భాగంగా ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండిరటిలో జనసేన, బీజేపీ అభ్యర్థులు బరిలో దిగారు. ఇక మిగిలిన మూడు స్థానాల్లో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల నడుమ సమతూకం పాటిస్తూ చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేశారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండిరటిని బీసీలకు కేటాయించగా.. ఒక స్థానాన్ని ఎస్సీ మహిళకు ఇచ్చింది. తెలుగుదేశం తరపున ఎమ్మెల్సీలుగా కావలి గ్రీష్మ, బీదా రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అభ్యర్థులకు మద్దతుగా నారా లోకేష్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, విష్ణుకుమార్ రాజు, రఘురామకృష్ణంరాజు, పితాని సత్యనారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పల్లా శ్రీనివాస్, టీడీ జనార్దన్, కురుగొండ్ల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి తదితరులు వచ్చారు. అలాగే అసెంబ్లీ కమిటీ హాల్లో బీజేపీ అభ్యర్థి సోమువీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకుగాను మూడు స్థానాల్లో కాంగ్రెస్ తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఖరారయ్యాయి. పొత్తులో భాగంగా సీపీఐకి ఒక స్థానాన్ని కేటాయించింది. సీపీఐ తరపున నెల్లికంటి సత్యాన్ని బరిలోకి దిగారు. వీరంతా నేడు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీపీఐ నేతలు హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ తన అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ కుమార్ పేరును ఖరారు చేయడంతో ఆయన నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు పాల్గొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. 13న ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా.. ఆ తర్వాత అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటించనుంది.



# విపక్షాల సమర్థతకు విషమ పరీక్ష !

పార్లమెంట్ మలివిడత బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. దేశంలో ఉన్న సమస్యల దృష్ట్యా ఈ సమావేశాలే కీలకం. ఈ సమావేశాల్లో ఏ అంశంపై చర్చించాలి..చర్చించ కూడదు.. సభాసమయాన్ని సద్వినియోగం చేసుకోవడమెలా అన్నది కూడా విపక్ష కాంగ్రెస్ చతురతపై ఆధారపడి ఉంది. అలాగే విపక్షాలు కూడా సమర్థత ప్రదర్శించాల్సి ఉంది. కేవలం అల్లరి చేసి వాకట్లు చేయడమో. ప్రతిష్టంభనతో సభ వాయిదా వేయించడం వల్లనో సమస్యలు చర్చకు రావు. ఇది గమనించి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది. లేకుంటే అది విపక్ష పార్టీగా విఫలం అయినట్లే. ప్రధానంగా డిటిమిటేషన్ భయాలు, జనగణన,జిఎస్టీ, నిరుద్యోగం, ఔషధధరలు, పెరుగుతున్న నిత్యావసర ధరలు వంటి ప్రధాన సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ప్రధానంగా ఇప్పుడు డీలిమిటేషన్‌పై సర్వత్రా చర్చ నడుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు తగ్గుతాయని ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై బిజెపి లేదా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. తెలంగాణ బిజెపి నేతలు మాత్రం సీట్లు తగ్గవని అంటున్నారు. ఇంతకీ ఇప్పుడున్న సీట్లు తగ్గవా లేక, పెరిగే సీట్లు తగ్గవా అన్నది స్పష్టం చేయకుండా గోడవాటం పిల్లిలా వ్యవహరిస్తున్నారు. అమెరికా తరహాలోనే భారత్ కూడా ప్రజ్యాస్వామ్య వ్యవస్థ కలిగిన సమాఖ్య రాజ్యం. 1971లోని జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం కల్పించడం వల్ల ఊహించని ప్రమాదాలు ఎదురవుతాయనే వాస్తవాన్ని గుర్తించాము. అయితే ఒక పరిష్కారాన్ని కనుగొనడానికి బదులు దాన్ని 2026 దాకా వాయిదా వేశాము. చివరి జనాభా గణన 2011లో జరిగింది. తదుపరి జనాభా గణన 2021లో జరగవలసి ఉండగా కోవిడ్ విలయం వల్ల వాయిదా వేశారు. 2021 నుంచి ఏదో ఒక సాకుతో జనాభా గణన జరగనే లేదు. తాజాగా కులగణన అంటూ కాంగ్రెస్ రాజకీయాలు మొదలు పెట్టింది. దీంతో సమాజంలో చీలిక తప్ప మరోటి రాదు. ఇది ఓ రకంగా అచ్చం రాజకీయ లబ్దికోసం చేస్తున్న డిమాండ్ తప్ప మరోటి కాదు. ఈ క్రమంలో 2026లో జనాభా గణన అనంతరం విధిగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగవలసి ఉన్నది. ప్రతి రాష్ట్రానికి కేటాయించే సీట్ల సంఖ్యను కూడా అప్పుడే నిర్ణయిస్తారు. జనాభా పెరుగుదల అదుపులేకుండా జరిగినందుకు కొన్ని రాష్ట్రాలకు ప్రయోజనాలు కల్పిస్తారు. సంపూర్ణ ప్రజనన రేటు 2 శాతం, అంతకంటే తక్కువగా ఉండాలన్న నిర్దేశిత లక్ష్యాన్ని సాధించిన రాష్ట్రాలను సీట్ల కుదింపుతో శిక్షించనున్నారన్న ప్రచారం సాగుతోంది. ఇలా కేవలం జనాభా ప్తరాపిదకిగా కాకుండా మధ్యేమార్గం అవలంబించాల్సిన అసవరం ఇప్పుడు కనిపిస్తోంది. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని తమిళనాడు సిఎం స్టాలిన్ పోరుబాట పట్టారు. జనాభా నిష్పత్తి సూత్రానికి అనుగుణంగా ఆయా రాష్ట్రాల సీట్ల సంఖ్యను పునర్ నిర్ధారించడం ద్వారా దక్షిణ్యాది రాష్ట్రాలకు నషటం జరగడం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పుడు లోక్‌సభలో 129 స్థానాలున్నా వారి గళం పెద్దగా విన్పించడం లేదు. ఇప్పుడా సీట్ల సంఖ్య మరింతగా తగ్గితే దక్షిణాది ప్రతినిధుల మాటను కేంద్రం పట్టించుకోదు. సీట్ల సంఖ్య తగ్గించబోమనే హామీలో నిజాయితీ కొరవడిరది. ఇదే సందర్భంలో జనాభా అత్యధికంగా ఉన్న యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల సీట్ల సంఖ్యను పెంచబోమని కేంద్రం స్పష్టంగా ప్రకటించడం లేదు. సీట్ల సంఖ్య పునర్ నిర్ధారణకు జనాభా నిష్పత్తి సూత్రాన్ని అనుసరించిన పక్షంలో దక్షిణాది రాష్ట్రాల బలం మరింతగా తగ్గిపోతుంది. పర్యవసానంగా పార్లమెంటులో దక్షిణాది వారి గళం వినిపించే వారి సంఖ్యా తగ్గుతుంది. ఈ రాష్ట్రాల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం పెరుగుతంది. కొన్ని రాష్ట్రాలకు సీట్ల సంఖ్యను కుదించాలన్నా, పెంచాలన్నా ఇప్పుడున్న సీట్ల సంఖ్యను అనివార్యంగా పెంచాలి. రాష్ట్రాల సైజు బట్టి సీట్లను పెంచడం కూడా ఆలోచించాలి. లోక్‌సభకు ఎన్నికయ్యే ప్రతినిధుల సంఖ్యను విధిగా పెంచవలసి ఉంటుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన, 1977లో రాజ్యాంగానికి 42వ సవరణ జరిగింది. లోక్‌సభలో ప్రస్తుతం రాష్ట్రాల నుంచి ఎన్నికైన ప్రతినిధులు 530 మంది, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 13 మంది ఉన్నారు. అధికరణ 81లోని నిబంధన 2(ఎ) ప్రకారం ప్రతి రాష్ట్రం నుండి లోక్‌సభకు ఎంతమంది ఎన్నిక కావాలనే విషయం ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది. జనాభాకు, లోక్‌సభ సభ్యుల సంఖ్యకు గల నిష్పత్తి సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉంటే పేచీ ఉండదు. ఇకపోతే ప్రధానంగా మరో రాజ్యాంగ సవరణ కూడా చేయాల్సి ఉంది. ఇప్పుడున్న ఎంపిలు, ఎమ్మెల్యేలు వరుసగా వారే ఎన్నికవుతూ వస్తున్నారు.. కలు,ధనబలం ద్వారా ఒక్కరే ఆరేడు పర్యాయాలు సభ్యులుగా ఉంటున్నారు. ఇది పోవాల్సిన అవసరం ఉంది. 140 కోట్లు ఉన్న దేశంలో కొందరే నిరంతరంగా చట్టసభలను గబ్బిలాల్లో పట్టుకుని వెల్లాడుతున్నారు. ఇందులో అన్ని పార్టీల వారూ ఉన్నారు. ఇది పోతేనే దేశం బాగుపడదు. అలాగే ప్రజాస్వామ్యం బలపడదు. దీనిపై బిజెపి దృష్టి పెట్టాల్సి ఉంది. కనీసం రెండు టర్ములకు మించి ఎన్నిక కాకుండా రాజ్యాంగ సవరణ చేయాలి. మూడో దఫాలో అధికారం చేపట్టిన మోడీ అనేక ఆశలు కల్పించారు. ఇలాంటి సంస్కరణలు చేపడితే ప్రజలు ఆమోదిస్తారు. హర్షిస్తారు. రాజకీయ పార్టీల నేతలు జీవితాంతం చట్టసభల్లో తిష్టవేయకుండా చేస్తే..దేశ ప్రయోజనాలు కాపాడిన వారు అవుతారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు తమ సచ్చీలతను చాటుకోవాల్సి ఉంది. ముందుగా మోడీ ఇందుకు సిద్ధం కావాలి.





# వాల్ స్ట్రీట్ జర్నల్ vs డోనాల్డ్ ట్రంప్

## కూటమిలో చీలిక స్పష్టమవుతోంది

అమెరికాలో వాల్ స్ట్రీట్ జర్నల్ (వీఎస్‌జె) ఇటీవల డొనాల్డ్ ట్రంప్‌పై తీవ్రమైన విమర్శలతో విరుచుకు పడింది. ఈ తీవ్ర స్థాయి విమర్శ అటు రాజకీయ వర్గాల్లోనూ,ఇటు మీడియా వర్గాల్లోనూ ప్రకంపనలు రేపుతుంది. ఇది కేవలం ట్రంప్‌పై ఉన్న వ్యక్తిగత అసంతృప్తిని మాత్రమే చూపడం లేదు. వాల్ స్ట్రీట్ జర్నల్ ఒకప్పుడు ట్రంప్ కు బాహాటంగా మద్దతుగా ఇచ్చిన గొప్ప పత్రిక. ప్రస్తుతం ఇప్పుడు కూడా ట్రంప్ కు తన మద్దతు ఇస్తున్న ఒక ప్రధాన మీడియా సంస్థగా కూడా ప్రసిద్ధి పొందింది.అయితే...ఇప్పుడు అలాంటి సుప్రసిద్ధ పత్రిక ఉన్నట్టుండి ఒక్కసారిగా అతనిపై గేరు మార్చి విమర్శలతో చేలరేగడమే ఆశ్చర్యం కలిగిస్తుంది. వీఎస్‌జె సంప్రదాయ కన్సర్వేటివ్ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండే మీడియా సంస్థ. కానీ ఇప్పుడు అదే పత్రిక ట్రంప్ విధానాలను,అతని వ్యవహారం శైలిని విమర్శలతో చీల్చి చెండాడటం , రిపబ్లికన్ పార్టీ (ఆర్పీ) పునర్వ్యాఖ్యానానికి సంకేతంగా భావించవచ్చు.

ట్రంప్ తన పదవిలో ఉన్నప్పటి నుంచి రైట్–వింగ్ మీడియా (ఆర్వడబ్ల్యు–ఎం) అతనికి విస్తృత మద్దతునిచ్చింది. కానీ తాజా వీఎస్‌జె వ్యాసం చూస్తే, కన్సర్వేటివ్ వర్గాల్లోనే అతనిపై నిరాశ పెరిగిపోతున్నట్లు కనిపిస్తోంది. ఈ వ్యాసంలో ట్రంప్‌ను బాధ్యతా రహిత నేతగా అభివర్ణిస్తూ, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంటుంది. ట్రంప్ సాధారణ పరిపాలనను గాలికి వదిలేసి, వ్యక్తిగత ప్రతీకార పాలిటిక్స్ (వీపీ) కు అతను ప్రాధాన్యతనిస్తున్న తీరు రిపబ్లికన్ పార్టీకి ప్రమాదకరమని పేర్కొంది. ఇది ఓటర్లను రిపబ్లికన్ పార్టీకి దూరం చేస్తోందని, ముఖ్యంగా ఇండిపెండెంట్ (ఐఎన్‌డీ) వర్గాలు, మోడరేట్ కన్సర్వేటివ్ (ఎమ్‌సి) వర్గాలు ట్రంప్ ప్రభావం వల్ల అసంతృప్తితో ఉన్నాయని విశ్లేషించింది.

వీఎస్‌జె విమర్శించిన ముఖ్య అంశాల్లో ట్రంప్ చట్టపరమైన వివాదాలు ప్రముఖంగా అనేకం ఉన్నాయి. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవడం, ఆర్థిక అక్రమాలు, లీగల్ సిస్టమ్ (ఎల్ఎస్) ను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు వంటి ఆరోపణలతో అతనిపై కేసులు పెరుగుతున్నాయి. ఇవన్నీ రాజకీయ కుట్రలే అని ట్రంప్ నిరాకరిస్తున్నా, వీఎస్‌జె మాత్రం ట్రంప్ పై చట్టపరమైన సమస్యలు రిపబ్లికన్ పార్టీకి కి భారంగా మారాయంటూ విమర్శించింది. అతను తనను తాను రక్షించుకోవడానికి మించి ఏం చర్చలను తీసుకోవడం లేదని, ప్రస్తుతం పాలనా అంశాలను గురించి చర్చించడానికి అతను ఏమాత్రం ఆసక్తి చూపడం లేదని అభిప్రాయపడింది.

అలాగే, ట్రంప్ నాయకత్వం అనిశ్చితంగా, వ్యక్తిగత ప్రతీకారాలతో నిండి ఉందని విమర్శిస్తూ, అతని దృష్టి పాలనపై కాకుండా వ్యక్తిగతంగా తనను వ్యతిరేకించిన వారిపై ప్రతీకారం తీర్చుకోవాలని, వారిపై దాడులు చేయడంపైనే దృష్టి ఉందని మండిపడింది. ఆర్పీలోని తనకు విధేయంగా లేని నేతలను విమర్శించడం, వారికి వ్యతిరేకంగా ప్రచారం చేయడం ద్వారా పార్టీని మరింత అవ్యవస్థీకృతం (డీఐఎస్) చేస్తున్నాడని ఈ వ్యాసంలో పేర్కొంది. ఇది ఆర్పీకి రాబోయే ఎన్నికల్లో తీవ్రంగా నష్టాన్ని కలిగిస్తోందని, ముఖ్యంగా అతను మద్దతు ఇచ్చిన కొంత మంది అభ్యర్థులకు చాపకింద నీరు (యుటీ) లాంటి ప్రవర్తన వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని విశ్లేషించింది.

ఇలాంటి విమర్శలు ఒక లిబరల్ పత్రిక (ఎల్‌పీ) లేదా లెఫ్ట్–వింగ్ మీడియా (ఎల్‌డబ్ల్యు–ఎం) నుండి రావడం సాధారణమే. కానీ వీఎస్‌జె లాంటి సంప్రదాయ కన్సర్వేటివ్ పత్రిక (సీపీ) నుంచీ రావడం గమనించదగిన పరిణామం. ఇది ట్రంప్ ప్రభావం పై కన్సర్వేటివ్ వర్గాల్లోనే తీవ్రమైన అనుమానాలు తలెత్తుతున్నాయని సూచిస్తోంది. అతని అనిశ్చితమైన వైఖరి, లీగల్ ట్రబుల్స్ (ఎల్‌టి) గణనీయమైన పాలిటికల్ లీడర్స్ (పీఎల్) ను, సంప్రదాయ కన్సర్వేటివ్ వర్గాలను అతని నుంచి మరింత దూరం చేస్తోందని కూడా ఇది స్పష్టంగా తెలియజేస్తోంది. ఇది 2025 ఎన్నికల తర్వాత ఆర్పీకి గణనీయమైన ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

అయితే, వీఎస్‌జె వంటి మీడియా హౌసెస్ (ఎమ్‌హెచ్) విమర్శలపై ట్రంప్ ఎలా స్పందిస్తాడనేది ఊహించదగినదే. ఇలాంటి విమర్శలన్నిటినీ అతను "ఫేక్ న్యూస్" (ఎఫ్ఎన్), "రిపబ్లికన్ ద్రోహం" (ఆర్బీ) వంటి ఆరోపణలతో కొట్టి పారేస్తాడు. అతని బేస్ (బి) కూడా వీఎస్‌జె విమర్శలను పెద్దగా పట్టించుకోకపోవచ్చు. కానీ కన్సర్వేటివ్ వర్గాల నుంచే ఇలాంటి విమర్శలు రావడం అతని పాలిటికల్ ఫ్యూచర్ (పీఎఫ్) పై ప్రభావం చూపించకమానదు. ఇది ఆర్పీలో అతని ఇన్ఫ్లుయెన్స్ (ఐఎన్ఎఫ్) క్షీణిస్తున్న సంకేతంగా మారే అవకాశముంది.

వీఎస్‌జె విమర్శలు ట్రంప్‌ను విమర్శించే వారి దృష్టిలో సరైన దిశగా వచ్చిన మొదటి మెట్టు కావొచ్చు. ట్రంప్‌ను మీడియా సరైన రీతిలో ప్రశ్నించకపోవడం వల్లే ఆయనకు ఈ స్థాయిలో అధికారం లభించిందని విమర్శకులు ఎప్పటి నుంచో అంటున్నారు. కన్సర్వేటివ్ మీడియా (సిఎం) ట్రంప్‌ను సవాలు చేయడం ప్రారంభిస్తే, ఆయన పాలిటికల్ ఫ్యూచర్ (పీఎఫ్) పై దీర్ఘకాలిక ప్రభావం చూపించే అవకాశం ఉంది.

ఈ వ్యాసం కేవలం ట్రంప్పై విమర్శ మాత్రమే కాదు——ఇది రిపబ్లికన్ పార్టీ భవిష్యత్తు (ఆర్పీ–ఎఫ్) పై ఉన్న సంకేతాలను కూడా వివరిస్తోంది. పార్టీ పూర్తి స్థాయిలో ట్రంప్ లీడర్‌షిప్ (టిఎల్) కింద కొనసాగాలా, లేక కొత్త దారి వెతుక్కోవాలా అనే కీలక ప్రశ్నను కూడా ముందుకు తెచ్చింది. కన్సర్వేటివ్ శక్తుల (సిఎఫ్) ఒక భాగం అయిన వీఎస్‌జె ఇప్పటికే ట్రంప్పై వ్యతిరేకంగా మళ్లినట్టు కనబడుతోంది. ఈ హెచ్చరికను పార్టీ ఎంతవరకు పట్టించుకుంటుందనేది ఇకముందు వేచి చూడాల్సిన విషయం. కానీ ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది——ట్రంప్పై భిన్న స్వరాలు ఇప్పుడు కన్సర్వేటివ్ వర్గాల్లోనూ గట్టిగా వినిపిస్తున్నాయి.

**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496.**



# పాండిత్యానికి ప్రతి రూపం విద్వన్మణి రాజన్న శాస్త్రి

## మార్చి 11... రాజన్న శాస్త్రి వర్ధంతి

నిరంతర పఠన మందే మనసును లగ్నం చేసి, సిద్ధి పొందిన సాహితీ తాపసి కొరిడె రాజన్న శాస్త్రి. కావ్య వ్యాఖ్యల్లో మల్లినాథసూరి వలె, శాస్త్ర వ్యాఖ్యలలో అభినవ గుప్తుని వలె, శ్లేష రచనలో శ్రీహర్షుని వలె, కమనీయ కవితలో కాళిదాసు వలె వచన రచనలో దండి వలె, ప్రసంగాలలో కవిసామ్రాట్ వలె భాసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి రాజన్న శాస్త్రి. వేద వేదాంగ శాస్త్ర ఆగమ సకల కళలకు కాణాచి అయిన ధర్మపురి క్షేత్రంలో 1933 జూన్ 2న జన్మించిన శాస్త్రి, ఇంటి వద్ద వేద సంస్కృత అధ్యయనాలు చేసి, మహారాష్ట్ర, గుజరాత్, ఇతర ప్రాంతాలలో లబ్ద ప్రతిష్టులైన తాడూరి బాలకృష్ణ శాస్త్రి వద్ద కావ్య పాఠాలు, పాలెపు వేంకటరాయ శాస్త్రి చెంత, అద్వైత పూర్వ మీమాంసాదులను అభ్యసించారు. సంస్కృతాంధ్రాలలో ప్రైవేటుగా పరీక్షలు రాసి ఉపాధ్యాయ, అధ్యాపక స్థాయి నుండి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య స్థాయికి, స్వయం కృషితో చేరుకున్నారు. మనోహర కవితాధారలను స్రవించడమే కాకుండా, అమర భాషలు శ్లేషలో రెండర్థాలతో "బలి పుష్ప విలసితం"అనే పేరుతో కాకి, రాజకీయ నేతక్షుద్రవ్యంలో సమానులే అనే భావం ప్రకటితమయ్యేలా, ఆయన ద్వర్థి లఘు రచన సమస్త భారతావనిలో అభిమాన పాత్రతకు కారణమైంది. అలాగే , "గణనాయక స్తవం" పేరుతో రచన... పైకి గణపతి ప్రార్థన, తరచి చూడ, లోన నాయకుల ప్రస్తావన ఇమిడించుకుంది. "మధుపవి గీతి" లో తేనెను త్రాగుతున్న తుమ్మెదను వర్ణిస్తూ త్రాగుబోతు దుశ్చర్యలను శ్లేషార్థంతో విరచించారు. హరిహర స్తుతి మరో శ్లేష కావ్యం. చలన చిత్రాలు కళ, విజ్ఞానం అందించాల్సిన సాధనాలుగా ఉండాలని, కానీ అది హింస, అశ్లీలతతో కూడి ఉంటున్నాయని ఆవేదన భరిత సామాజిక బాధ్యతలు వ్యక్తీకరించారు. అలంకార శాస్త్ర గ్రంథం పరిష్కారమే కాకుండా, అల్లసాని పెద్దనామాత్యుని "మను చరిత్ర" లోని ధ్వని సిద్ధాంత అనువర్తనాన్ని పరిశోధన గ్రంథ రూపంలో వెలువరించి, ప్రతిభను చాటి చెప్పి, డాక్టరేట్ పొందారు. చిన్నయసూరి బాల వ్యాకరణానికి వ్యాఖ్యానం రాశారు. మరో రచన తారావళి గ్రంథం పండితామోదం పొంది, దివంగత ప్రధాని పీ.వీ.నరసింహా రావు ద్వారా సన్మానితుల చేసింది. దివాకర్ల సాహితి ట్రస్టు నుండి పురస్కార గ్రహీతలు అయినారు. స్వర్ణ భారతి పురస్కారం లభించింది. హైదరాబాద్ సంస్కృత భాషా ప్రచార సమితికి "వైస్ ఛాన్సలర్" గా పనిచేసి సంస్కృత భాషామ తల్లికి నీరాజనాలు అందించే కృషి జరిపారు. దివాకర్ల పండిత మండలిలో "భువన విజయం' భారతా వరణం, శ్రీనాథ కనకాభిషేకాది రూపకాలలో విభిన్న పాత్రలు ధరించి జీవం పోశారు. తాము పుట్టువు నొంది, పెరిగిన ధర్మపురి క్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహుని సుప్రభాత శ్లోకాలు, నిత్య ఉషోదయ ప్రతిధ్వనులుగా, కొనసాగుతూ వస్తున్నాయి. భర్తృహరి శతక త్రయంకు సంబంధించి చతుర్థ శతకం పేరున, 1987 లో "ఓరియంటల్ కాన్ఫరెన్స్" లో నూతన ఆవిష్కరణలు గావించి, విశేషాలను వివరించారు. "వసుమతీ వసుధాకరం" పేరుతో రాసిన సంస్కృత నాటకం, నాలుగు దశాబ్దాల నాటి సంస్కరణలపై వెలుగొంది ఆకాశవాణి కేంద్రం ద్వారా ప్రసారమై, సంస్కృత భారతిలో ప్రచురితమైంది. "వింశతి శతా బ్దీయ సంస్కృత కావ్యామృతం" లో భారత.దేశ వాసులకు సుపరిచితులైన, 20 మంది మహాకవుల సరసన స్థానాన్ని పొందారు. షోడశ్రీ అనే 16 మంది భారతీయ సంస్కృత కవుల పరిచయంలో, రాజన్న శాస్త్రి కవిత్వం ముద్రితంగా నిలిచింది. "నిబంధ రత్న సముచ్చయము", సరస్వత సుషమం, సూర్యోదయం, సాగరికా, సంవిద్, అమృతలతా, సంస్కృత శోధనా, సంస్కృత భారతి, మధురవాణి లాంటి అనేక పత్రికలలో వచ్చిన తమ రచనలను సంకలనం గావించారు. 3,500 శ్లోకాలతో కూడిన "ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం" క్రీస్తుశకం 930 నాటి, ప్రాచీన తాళపత్ర గ్రంథాల్ని, స్థానికులు పండితులు కశోజ్ఝల సదాశివ శాస్త్రికి సహకరించి, పరిష్కరించి, దేవస్థానానికి ప్రచురణార్థం అందజేశారు. లక్ష్మీ నరసింహ సుప్రభాతం, ప్రపత్తి, కాళేశ్వర స్తుతి, హరిహర స్తుతి లాంటి దేవత స్తుతులతో తమ కవిత మాధుర్యాన్ని రంగరించారు. తమ పాండిత్య ప్రతిభతో యావత్ దేశానికి బహుముఖీన సాహిత్య సేవలందించి, తెలంగాణ పూర్వ పండిత సంప్రదాయ వారసునిగా, ప్రతినిధిగా నిలిచిన కొరిడె రాజన్న శాస్త్రి, 2013 మార్చి 11న పాంచ భౌతిక శరీరాన్ని త్యజించి, పర బ్రహ్మలీనులైనారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# జట్టు గెలుపు కోసం ఎత్తులు వేయడంలో దిట్ట

## రోహిత్ శర్మ అరుదైనా నాయకుడు

### విజయాల కోసం సొంత రికార్డులకు దూరం

న్యూఢిల్లీ, :

రోహిత్ శర్మ కెప్టెన్సీలో అత్యధిక విజయాలు సాధించిన ఘనత ఉంది. 2023లో ప్రపంచకప్ కూడా చేతిదాకా వచ్చి పోయింది. అదొక్కటే రోహిత్ కెప్టెన్సీలో జరిగిన పొరపాటుగా చూడాలి. దాదాపు ఆడిన ప్రతి మ్యాచ్‌లో పట్టుదలగా ఆడి జట్టును గెలిపించడంలో రోహిత్ దిట్ట. ధోనీ తరవాత అత్యధిక సకస్సెస్ రేట్ అతనిదే. కెప్టెన్‌గా హిట్‌మ్యాన్ ఘనతలు పరిశీలిస్తే... ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025, 2023 వన్డే ప్రపంచకప్ రన్నరప్ వంటివి ప్రధానంగా చెప్పుకోవాలి. టీమ్ ఇండియాకు నాయకత్వం వహించిన 55 మ్యాచ్‌ల్లో 41 గెలిచాడు. రోహిత్ విజయాల శాతం 75.92. సక్సెస్ రేటులో కోహ్లి, ధోనీ కంటే ముందున్నాడు. ఒకే సైకిల్‌లో ఆసియాకప్ , టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి భారత కెప్టెన్‌గా నిలిచాడు. కెరీర్‌లో ఏ బ్యాటర్‌కు సాధ్యం కానివిధంగా మూడు వన్డే డబుల్ సెంచరీలు చేసిన రోహిత్ కెప్టెన్‌గా పూర్తిగా జట్టుకు అంకితమయ్యాడు. ముఖ్యంగా ఐసీసీ టోర్నీల్లో అతడు గణాంకాలను పట్టించుకోకుండా విజయం కోసమే ఆడటం మొదలుపెట్టాడు. ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేసి.. ప్రత్యర్థి బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడం అతడి నైజం. ముఖ్యంగా 2023 వన్డే ప్రపంచకప్‌లో అతడు ఆడిన 11 మ్యాచ్‌ల్లో ఐదుసార్లు 40ల్లో వికెట్ సమర్పించుకొన్నాడు. అయినా.. ఒక శతకం, రెండు అర్ధ శతకాలు వచ్చాయంటే ఏ స్థాయిలో ఆడాడో అర్థం చేసుకోవచ్చు. ఆ టోర్నీలో ఏకంగా 597 పరుగులు చేశాడు. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ ఫై నైల్స్‌లో తన వైఖరికి పూర్తి విరుద్ధంగా 83 బంతుల్లో 76 పరుగులు చేశాడు. ఓపిగ్గా పిచ్‌పై ఎక్కువసేపు ఉండేందుకు యత్నించాడు. ఇక తాను ఫామ్‌లో లేనని.. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో సిడ్నీ టెస్ట్ నుంచి స్వచ్ఛందంగా వైదొలగి బెంచ్‌పై కూర్చోవడం రోహిత్‌కే చెల్లింది. అదే హిట్‌మ్యాన్ దుబాయ్‌లో జరిగిన ఫైనల్స్‌లో నిలబడి విజయం అందించాడు. ఐసీసీ వన్డే ప్రపంచకప్.. టీ20 వరల్డ్‌కప్.. ఛాంపియన్స్ ట్రోఫీ.. మూడు మెగా టోర్నీల్లో కలిపి భారత్‌కు ఒక్కటే ఓటమి..! వరుసగా మూడుసార్లు ఫై నైల్స్‌కు చేర్చడమే కాదు.. అందులో రెండుసార్లు జట్టుకు టైటిల్స్‌ను అందించడం అంటే సామాన్యం కాదు. భారత క్రికెట్ కెప్టెన్సీలో సరికొత్త ప్రమాణాలను రోహిత్ పరిచయం చేశాడు. రోహిత్ శర్మ నాయకత్వంలో వ్యూహాల విషయంలో భారత జట్టు మిగిలిన టీమ్‌లకు అందనంత దూరంలో ఉంది. మైదానంలో ఏం చేయాలి.. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎవరి పాత్ర ఏమిటీ అనే దానిపై సభ్యులకు క్లారిటీ ఉంటుంది. ప్రస్తుత జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌లో అక్షర్‌ను పైకి తేవడం.. రాహల్‌ను ఫినిషర్‌గా దింపడం వంటివి దీనిలో భాగమే. వ్యక్తిగత గణాంకాలకు దూరంగా ఉంటూ విజయాలను అందించే విషయంలో మిగిలిన ఆటగాళ్లకు రోహిత్ ఆదర్శంగా నిలిచాడు. ఆ తర్వాత నుంచే టీమ్ ఇండియాలో 'సెల్ఫ్‌లెస్' ప్లే వైఖరి మెరుగుపడిరది. ఈ సిరీస్‌లో శ్రేయస్, కేఎల్ రాహుల్, అక్షర్, హార్దిక్ బ్యాటింగ్‌ల్లో ఇది స్పష్టంగా కనిపించింది. జట్టులో ఫిట్‌నెస్‌పై ఆసక్తిని మాజీ కెప్టెన్ కోహ్లీ పెంచాడు. అలానే సెల్ఫ్‌లెస్' ఆటను రోహిత్ ముందుకు తీసుకెళ్లాడు. రోహిత్ తన సహచరులను సంపూర్ణంగా నమ్ముతాడు. వారిపై వచ్చే విమర్శలు పట్టించుకోడు. దీనికితోడు వారు ఫామ్ విషయంలో ఇబ్బందుల్లో ఉంటే తగినన్ని అవకాశాలు ఇచ్చి వారిలో ఆత్మవిశ్వాసం నింపుతాడు. ముఖ్యంగా గిల్ వంటి యువ ఆటగాడు ఫామ్‌లేమితో ఇబ్బందిపడుతున్నా.. అతడి స్థానాన్ని మార్చలేదు. షమీ వంటి సీనియర్ గాయం నుంచి కోలుకొని బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ ఆడేందుకు జట్టులోకి రావాలని యత్నించినా.. రోహిత్ అంగీకరించలేదు. అతడు పూర్తిగా కోలుకోకుండా వచ్చి గాయం తిరగబెట్టడం తనకు ఇష్టం లేదని నిర్మొహమాటంగా చెప్పాడు. ఫలితంగా షమీ పూర్తిగా కోలుకొని ఛాంపియన్స్ ట్రోఫీ ఆడి విజేతగా నిలవగలిగాడు.రోహిత్ గంటలకొద్దీ ప్రత్యర్థి ఆటగాళ్ల వీడియోలు చూస్తూ గడుపుతాడు. వారి లోపాలు.. బలహీనతల ఆధారంగా తన వ్యూహరచనకు పదును పెట్టుకొంటాడు. కాకపోతే.. తాను చూసింది.. మనసులో అనుకొంది మొత్తం చెప్పి బౌలర్లను గందరగోళానికి గురిచేయకుండా సూటిగా సుత్తి లేకుండా చెప్పడం రోహిత్ ప్రత్యేకత. రోహిత్ మైదానంలో ఒత్తిడిని కనిపించనీయడు. జట్టు ఓటమి అంచున ఉన్నా.. గెలుపునకు చివరివరకు ప్రయత్నించడం అతడి స్టైల్. 2018 ఆసియాకప్ ఫైనల్‌లో బంగ్లాదేశ్‌పై చివరి బంతికి జట్టు విజయం సాధించింది. ఇక టీ20 ప్రపంచకప్ ఫై నైల్ మ్యాచ్ దీనికి ఉదాహరణ. స్టబ్స్, మిల్లర్, క్లాసన్ నిలకడగా దక్షిణాఫ్రికాను విజయం వైపు నడిపిస్తున్న వేళ హార్దిక్‌ను రంగంలోకి దించి ఫలితం రాబట్టాడు. 15వ ఓవర్ తర్వాత నుంచి మ్యాచ్‌పై పట్టుబిగించి దక్షిణాఫ్రికాను కుప్పకూల్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో రచిన్–యంగ్ జోడీ బలపడుతున్నవేళ పరిస్థితి చేజారక ముందే.. మిస్టరీ స్పిన్నర్ వరుణ్‌ను రంగంలోకి దించి ఫలితాన్ని రాబట్టాడు. మ్యాచ్ మొత్తంలో స్పిన్నర్లతోనే 38 ఓవర్లు వేయించాడు. ఫలితంగా న్యూజిలాండ్ ఇన్నింగ్స్ చాలా మందకొడిగా సాగింది. ఇలా వ్యూహాలు పన్నుతూ జట్టుకు విజయాలు అందించడంలో రోహిత్ మేటి అని చెప్పక తప్పదు.



## గొండ్వాన సంక్షేమ పరిషత్ సంఘ సమావేశం

**-జిఎస్పి జిల్లా అధ్యక్షుడు గా ప్రతాప్**



**వెంకటాపురం (నూగూరు),మార్చి 10,నినాదం న్యూస్ :**
మండల కేంద్రంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ సంఘ అత్యవసర సమావేశం సోమవారం నాడు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారా యణ హాజరైరు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలు పూర్తిస్థాయిలో అమలు జరిగేంతవరకు గొండ్వాన సంక్షేమ పరిషత్ పోరాడుతుందని,అలాగే ఏజెన్సీ న్యాయ కళాశాల భద్రాచలం ఏర్పాటు చేసే వరకు ప్రభుత్వం పై దండయాత్ర కొనసాగుతుందని అన్నారు.అలాగే కొన్ని అనివార్య కారణాల వల్ల ములుగు జిల్లా కమిటీని చేర్పులు మార్పులు చేస్తూ, ములుగు జిల్లా అధ్యక్షులుగా పూనెం ప్రతాప్ ఎన్నుకోవడం జరిగిందని, ములుగు జిల్లా జిఎస్పి సంఘ కార్యక్రమం బాధ్యతలు పూర్తిగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డ పూనెం ప్రతాప్ తీసుకుంటారని రాష్ట్ర సత్యనారాయణ తెలిపారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఆదివాసీ అస్థిత్తవం కోసం పోరాడాలని సూచించారు.

## ఆశ్రమ స్కూల్‌లో మెడికల్ క్యాంపు



**మంగపేట, మార్చి 10 ( నినాదం న్యూస్ ) :**
మండలంలోని చుంచుపల్లి ఆశ్రమ స్కూల్ లో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున ఆధ్వర్యంలో సోమవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఆశ్రమ స్కూల్ లోని టీచర్లకు, స్టూడెంట్స్ కు వైద్య పరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలను సేకరించి మందులు పంపిణీ చేశారు. ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు డాక్టర్ యమున తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున, పీహెచ్ఎన్ శైలజ, ఏఎంఎం భాగ్యలక్ష్మి, స్థానిక ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మంగపేట, మార్చి 10 ( నినాదం న్యూస్ ) :**
మండలంలోని భిక్షంపేట గ్రామానికి చెందిన గడ్డం సంతోష్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి అండగా ఆ గ్రామంలోని యూత్ ముందుకొచ్చింది. తమ వంతు సహాయంగా మృతుడి కుటుంబానికి అండగా ఉండడం కోసం మృతుడి కుటుంబ పరిస్థితి, ఆదుకోవడం కోసం దాతలు ముందుకు రావాలని భిక్షంపేట గ్రామ వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేశారు. దీంతో స్పందించిన దాతలు తమ వంతు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన యూత్ సభ్యులు సోమవారం కుటుంబాన్ని పరామర్శించి, దాతల ద్వారా సేకరించిన 22 వేల రూపాయలను మృతుడి కుమార్తె అవని పేరుపై పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన బాండ్ పేపర్ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల లక్ష్మయ్య, ఉగ్గుమల్ల గణేష్, మండల రమేష్, పిట్టల బాలక్రిష్ణ, ఈసంపెల్లి సురేందర్, బూర్గుల శంకర్, నక్క యాకయ్య, నాగుల సతీష్, పిట్టల సతీష్, బొడ్డు వీరన్న, పన్నాల నాగరాజు, నాగెల్లి పరశురామ్, పల్లె విక్రమ్, పొన్నెబోయిన నగేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన కూల్ డ్రింక్స్

### - ఆరోగ్యాలతో చెలగాటం



**మహాదేవపూర్ మార్చి 10, ( నినాదం న్యూస్ ):**
అసలే ఆరోగ్యానికి హానికరమైన కూల్ డ్రింక్స్ అందులో కాలం చెల్లిన వాటిని దుకాణదారులు అమ్మి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ అమ్ముతూ వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు. కూల్ డ్రింక్ అంటేనే ఆరోగ్యానికి చేటు అందులో ఎక్స్పైర్ అయిన కూల్ డ్రింక్స్ ను అమ్మి ప్రజా ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించక కూల్ డ్రింక్స్ తాగి వెళ్తుండటం ఇదే అదనుగా వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటుండటం వీటిపై ఏ అధికారి కూడా పట్టించుకోక పోవడంతో మండలంలో కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ విచ్చలవిడిగా అమ్మటం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు మండలంలోని దుకాణాలలో తనిఖీలు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉద్యమ కారులను గుర్తించి హామీలు అమలు చేయాలి



**మహాదేవపూర్, మార్చి 10(నినాదం న్యూస్):**
తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించేందుకు ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండి అయ్యుబోద్దిన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం మహదేవపూర్ మండలంలో ఉద్యమ కారుల హామీలను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డులతో విన్నపం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అలాగే తెలంగాణ ఉద్యమ కారులకు అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆదుకునేందుకు ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పది వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని అలాగే 250 గజాల ఇంటి స్థలంతో పాటు పెన్షన్లు, బస్, ట్రైన్ పాసులు ఇవ్వాలని జార?ండ్ రాష్ట్ర తరహాలో ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఉద్యమ కారులు మేసినేని గోపాల్ రావు, సిరిపురం శ్రీమాన్, చాగర్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలో జనరిక్ మందుల దుకాణం ప్రారంభం

**సొసైటీ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి**



**కరీంనగర్ నినాదం న్యూస్ :** ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటి సారిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో నడిచే జనరిక్ మెడికల్ షాపు ను సోమవారం రోజున చొప్పదండి సొసైటీ అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి ప్రారంభించారు.చొప్పదండి పరిసర ప్రజలకు అత్యంత తక్కువ ధరకు నాణ్యమైన ఔషధాలు అందించడానికి లాభాపేక్ష లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కట్టుబడి ఉందని, కేవలం చొప్పదండి మండలం వారే కాక చుట్టుపక్కల ఉన్న ప్రజలందరూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ రోడ్డులో ఉన్న సంగం మెడికల్ షాపును వినియోగించుకొని , తక్కువ ధరకు మెడిసిన్స్ పొందవచ్చని వెల్మ మల్లారెడ్డి అన్నారు.దేశంలోనే నెంబర్ వన్ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం గా ఉన్న చొప్పదండి వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిగా తమ పాలకవర్గం ఆధ్వర్యంలో చవక ధరల నాణ్యమైన మందుల దుకాణం ప్రారంభించడం ఆనందకరంగా ఉందని, ఇందుకు అనుమతులు రావడానికి అన్ని విధాలుగా సహకరించి సమన్వయం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి చొప్పదండి మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేంద్ర మోదీ ప్రభుత్వ జనరీక్ మెడికల్ షాపును మొట్టమొదటి సారిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ముద్దం మహేష్ గౌడ్ , సింగిల్ విండో డైరెక్టర్ లందరికీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలోమండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి నాయకులు, శాలువాలు కప్పి ఘనంగాసన్మానించారు.కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం భూంరెడ్డి, గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం. మాజీ జడ్పీటిసి ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ ఎంపీటీసీ లు బత్తుల లక్ష్మీనారాయణ, తోట కోటేశ్,మాజీ సర్పంచ్ లు వెల్మ నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి,రమణారెడ్డి, అర్నకొండ సింగిల్ విండో చైర్మన్ మినుపాల తిరుపతి రావు, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, కోస్న తిరుపతి రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి,నాంపల్లి మల్లయ్య, దుర్గం పద్మ,మంగళారపు మల్లారెడ్డి, సత్తూ నర్సయ్య, లంబు రాజిరెడ్డి, రెవెల్లి బాలయ్య,మాజీ కౌన్సిలర్ లు, దండే కృష్ణ, మాదూరి శ్రీనివాస్ నలు మాచు రామకృష్ణ, రైతులు గుర్రం నంది రెడ్డి రాజశేఖర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రాములు మల్లయ్య ,శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.జనరిక్ మెడికల్ షాపు ప్రారంభానికి తోడ్పడ్డ మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ని సత్కరించిన చొప్పదండి సొసైటీ చైర్మన్, పాలక వర్గం......చొప్పదండి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో జనరిక్ మెడికల్ షాపు ఏర్పాటులో తోడ్పాటు అందించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు , చొప్పదండి మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ని సొసైటీ ఛైర్మెన్ వెల్మ మల్లారెడ్డి , పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించి, శాలువా తో సత్కరించి కృతజ్ఞతలు తెలియ చేశారు.

# కళ్యాణం కమనీయం రమనీయం





**మంగపేట, మార్చి 10 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని కమలాపురం బిల్ట్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేంకటేశ్వరుని కల్యాణ మహోత్సవాన్ని సోమవారం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం శ్రీనివాసాచార్యులు , అర్చకులు ప్రతాపురం వంశీకుమారాచార్యుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం సుప్రభాతసేవ, విష్వక్షేణ పూజ, పుణ్యాహవాచనం, పంచ కళశాలతో స్వామీ వారికి, అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని అమ్మవార్లను నూతన పట్టు వస్త్రాలతో అలంకరించారు. అనంతరం పద్మావతి, అలివేలుమంగ అమ్మవార్లతో వెంకటేశ్వర స్వామికి శాస్త్రోక్తంగా పాణిగ్రహణం ( జీలకర్ర బెల్లం) కార్యక్రమం, మాంగల్య ధారణ, ముత్యాలతో తలంబ్రాల కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి కళ్యాణానికి కమలాపురం, మంగపేట, బోరు నర్సాపురం తదితర గ్రామాలలోని భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయంలో భక్తులు ఆలపించిన భక్తి గీతాలు, మహిళా భక్తులు ప్రదర్శించిన కోలాట నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. తిలకించడానికి ఆలయానికి విచ్చేసిన భక్తులు భక్తి పారవశ్యంతో చేసిన శ్రీనివాసుని నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగిపోయింది. కళ్యాణ కార్యక్రమం అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తజనం పోటెత్తారు. కళ్యాణ మహోత్స వానికి , అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు కళ్యాణ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేశారు. వెంకటేశ్వరస్వామి కల్యాణం సందర్భంగా మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్. సూరి, తహసీల్దార్ తోట రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర రావు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

## షెడ్యూల్ ప్రాంతంలో పెసా గ్రామసభల ద్వారానే వీడీసీలు ఇవ్వాలి

**ఆదివాసి ప్రజా సంఘాల జేఏసి డిమాండ్**



**మంగపేట, మార్చి 10 ( నినాదం న్యూస్ ) :** ములుగు జిల్లాలోని షెడ్యూల్ ప్రాంతంలోని మంగపేట మండలంలోని 25 గ్రామపంచాయతీలలో వివిధ అభివృద్ధి పనులు చేయుటకు పెసా గ్రామసభ ద్వారా స్థానిక ఆదివాసులకు వీడీసీలు ఇవ్వాలని మంగపేట మండల ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు పోలెబోయిన ఆదినారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మంగపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగపేట మండల ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగపేట ఎంపీడీఓ బద్రు నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోలెబోయిన ఆదినారాయణ మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో ఏ అభివృద్ధి పనులైన పెసా చట్టం నిబంధనల ప్రకారం. 1996 జీవో ఎంఎస్ నెం 66 , జీవో ఎంఎస్ నెం109 విటిడిఏ ద్వారా స్థానిక ఆదివాసులకు వీడీసీలు ఇవ్వాలన్నారు. అదే విధంగా గిరిజనేతరులకు ఎలాంటి వీడీసీలు ఇవ్వరాదని అన్నారు. స్థానిక ఆదివాసులకు జీవన ఉపాధి కల్పించి వీడీసీలు ద్వారా పనులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల అధ్యక్షులు పోలెబోయిన ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, సలహాదారులు తోలెం నరసింహారావు, అన్నెబోయిన సమ్మయ్య, అలేం నరసింహారావు, కొమరం రవి, తోలెం సుధాకర్, జబ్బ నరేష్, పూనెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్ ఫండ్ కార్యాలయంపై దాడి.. ఒకరిపై కేసు



**జమ్మికుంట, మార్చి 10 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని సోమశేఖర చిట్ ఫండ్ కార్యాలయం పై ఇల్లంతకుంట మండలం సీతంపేట గ్రామానికి చెందిన మేడదుల సతీష్ అనే వ్యక్తి దాడి చేసి మేనేజర్ ఛాంబర్ ఫర్నిచర్ ధ్వంసం చేసి బూతులు తిట్టినట్లు చిట్ ఫండ్ కంపెనీ చైర్మన్ దూడం నరేందర్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సిఐ వరగంటి రవి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం, సీతంపేట గ్రామానికి చెందిన సతీష్ అనే వ్యక్తి సోమశేఖర చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ లో 10 లక్షల చిట్టి వేసి డబ్బులు కట్టకపోవడంతో కార్యాలయం నుండి అతనికి రిమాండ్ నోటీస్ పంపించారని అలా నాకు నోటీసు ఎందుకు పంపించావు అని సతీష్ అనే వ్యక్తి సోమవారం చిట్ ఫండ్ కార్యాలయానికి వెళ్లి ఫర్నిచర్ ధ్వంసం చేస్తూ సిబ్బందిని నానా బూతులు తిట్టాడని వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. సమస్య ఉంటే సమరయంగా పరిష్కరించుకోవాలని కార్యాలయాలపై దాడులు చేస్తే కేసులు నమోదు చేస్తామని ఇకపై ఇలాంటి సమస్యలు ఎవరికైనా ఎదురైతే స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సిఐ తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే కేసులు నమోదు అవుతాయని ఆయన హెచ్చరించారు.

## రామగుండం సిపిగా బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిషోర్ ఝ



**కరీంనగర్ నినాదం న్యూస్ :** రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా అంబర్ కిషోర్ ఝా ., డిఐజి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., డి ఐ జి పోలీస్ కమీషనరేట్ చేరుకొని సాయుధ పోలీసులు వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐజి నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., , పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ మరియు పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటల పాటు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికి, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము. నూతన టెక్నాలజీని నేరాల నియంత్రణకు కృషి చేస్తాము. ల్యాండ్ మాఫియా, డ్రగ్స్, గంజాయి రవాణా పట్ల ఉక్కు పాదం మోపుతాం. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల ప్రజల సహకారంతో ముందుకెళ్తాము. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తూ , చట్ట పరిది లో సామాన్య మానవునికి న్యాయం జరిగేలా చూస్తామని , ఏవైన ఇబ్బందులు ఎదురైతే నేరుగా అందుబాటులో వున్న డీసీపీలతో పాటు తనను కూడా నేరుగా కలువ వచ్చని వారికీ అండగా పనిచేస్తాం అన్నారు. 2009 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝా 2011 లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎ.ఎస్పీగాను 2012 వరంగల్ ఓఎస్ డి గా, అదనపు ఎస్పీగా పనిచేయడంతో పాటు 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తొలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగాను ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు. గతేడాది ఫిబ్రవరిలో డీఐజీగా పదోన్నతి పొంది రాచకొండ జాయింట్ సీపీగా పనిచేశారు. అనంతరం వరంగల్ సీపీగా పనిచేశారు. ప్రస్తుతం రామగుండం పోలీస్ కమీషనర్ గా నియమించబడ్డారు.నూతన సిపిని మర్యాదపూర్వకంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ పి . కరుణకార్ , పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఏ ఆర్ ఏసీపీ లు, ఆర్.ఐలు ఇతర విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీలోకి చేరికలు



**నర్సంపేట, మార్చి 10(నినాదం ):**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు,నర్సంపేట నియోజకవర్గంలో డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గ నాయకత్వానికి ఆకర్షితులై యువకులు పెద్దలు కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీలో చేరతున్నారు.హర్యనాయక్ తండకి (అక్కల్ చెడ గ్రామం) చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు లావుడ్య రాజు,లవుడియా శివ, బదవత్ సంతోష్,భూక్యా నవీన్, మూడు వెంకన్న,బాధవత్ గణేష్,బాధవాత్ వెంకన్న,సంకెళ్ళ ఉప్పాలయ్య, కోరేమల్లయ్య, సంతోష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి సోమవారం సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని, రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధమేరొప్పుల శేఖర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, బీజేవైఎం జిల్లకార్యాదర్షి ఎర్ర రాజు, మురహరీ విజయ్,కాటి హరీష్, కీసరీ సాంబరాజు, పడిదమ్ హరికృష్ణ,కారేడ్ల గణేష్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.



**కరీంనగర్ నినాదం న్యూస్ :** విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ అన్నారు.
సుల్తానాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష పాడ్స్ మరియు పెన్నులను అందించడం జరిగింది. ఈరోజు సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి,కనుకుల,రేగడి మద్దికుంట గ్రామాలలో ఉన్న జడ్పీ.పి.ఎస్.ఎస్ హై స్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ పరీక్ష ప్యాడ్స్ పెన్నులను అందించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య హాజరై మాట్లాడుతూ ఈ యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో చాలా కార్యక్రమాలు చేస్తున్నారని అందులో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేయడం చాలా అభినందనియమని ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులు అంటేనే నిరుపేద విద్యార్థులు చదువుకుంటారని వారికి ప్రోత్సాహం ఇవ్వడం చాలా గొప్ప విషయమని అన్నారు ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ మనం ఈరోజు ఈ పరీక్ష ప్యాడ్స్ తీసుకుంటున్నామంటే భవిష్యత్తులో మనం ఇచ్చే స్థాయికి ఎదిగి మనం కూడా పదిమందికి ఇలాగే సాయ సహకారాలు అందించాలని మా ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యమని సేవే మార్గం సేవే లక్ష్యంగా ఈ యువ సంకల్ప ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని గత 26 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్నారు అని తెలపడం జరిగింది. ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ సభ్యులు ఎలగందుల మల్లేశం, తూడి రామస్వామి, రమేష్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కె. లింగయ్య , వై. రాధ స్వామి, ఎం.ఉమ రాణి పాల్గొన్నారు..

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**కరీంనగర్ నినాదం న్యూస్ మార్చి 10 :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరు గుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. సోమ వారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివి ధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 10 ఫిర్యాదు లు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిం చాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.

# నియంతృత్వంపై పోరు

- జర్నలిస్టుల ఐక్యత చాటుతాం
- ఇండ్ల స్థలాల సాధనకు ఉద్యమం
- టీడబ్ల్యూజేఎఫ్‌లో భారీగా చేరికలు
- సభ్యత్వ నమోదుకు భారీ స్పందన
- ఖమ్మంలో జర్నలిస్టుల బైక్ ర్యాలీ.. అంబేద్కర్‌కు నివాళి



**ఖమ్మం, మార్చి10(నినాదం న్యూస్):**

ఖమ్మంలో జర్నలిస్టులు కదం తొక్కారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు సభకు విశేష స్పందన లభించింది. దాదాపు 300కు పైగా జర్నలిస్టులు తరలివచ్చి సభ్యత్వాలు నమోదు చేయించుకున్నారు. వివిధ జర్నలిస్టు యూనియన్ ల నుంచి టీడబ్ల్యూజేఎఫ్ లో పెద్ద సంఖ్యలో పాత్రికేయులు చేరారు. దీనికి ముందు ఖమ్మంలోని కాల్వొడ్డు జూబ్లీ క్లబ్ నుంచి రోటరీ నగర్ లోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జూబ్లీ క్లబ్ వద్ద ఈ ర్యాలీని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి పాత బస్టాండ్ సెంటర్ మీదుగా జడ్పీ సెంటర్ కు ర్యాలీ చేరుకుంది. అక్కడున్న అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులు నివాళి అర్పించారు. తిరిగి ప్రారంభమైన మోటార్ బైక్ ర్యాలీ ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా రోటరీ నగర్ లోని సభాస్థలికి చేరుకుంది. సభా ప్రారంభానికి ముందు యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జక్కంపూడి కృష్ణ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఇటీవల కాలంలో మృతి చెందిన జర్నలిస్టులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు రాజశేఖర్, జాతీయ నాయకులు ఆనందం, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, టీడబ్ల్యూజేఎఫ్ లో నూతనంగా చేరిన సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, ఎగినాటి మాధవరావు, మానుకొండ రవి కిరణ్, కొత్త యాకేష్, కూరాకుల గోపీ, జానీపాష, తాళ్ళూరి రమేష్, పెంద్ర అంజయ్య, రాంపుడి నాగేశ్వరరావు, కొామెర వెంకటేశ్వర్లు, మధుశ్రీ, సంజీవరావు, షేక్ సుభాన్ , మాధవరావు, అయ్యప్ప తదితరులు ప్రసంగించారు. మొత్తం 196 మందికి పైగా జర్నలిస్టులు తొలిరోజు సభ్యత్వం తీసుకున్నారు. మొత్తం 285 మంది జర్నలిస్టులు సభకు హాజరయ్యారైనట్లు పేర్లు నమోదు చేసుకున్నారు.

**నియంతృత్వంపై పోరు : బసవ పున్నయ్య**

ఓ రెండు జర్నలిస్ట్ యూనియన్లు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి వత్తాసు కొడుతూ.. జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపునయ్య ఆరోపించారు. ఇంత భారీగా తరలివచ్చి సభ్యులుగా చేరిన ప్రతి ఒక్క జర్నలిస్టుకూ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

**ఏ సమస్య వచ్చినా అండగా ఉంటాం: మామిడి సోమయ్య**

జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య హామీ ఇచ్చారు. నియంత పోకడలను వ్యతిరేకిస్తూ 2006లో ఫెడరేషన్ ఆవిర్భవించిందని, ఆనాటి నుంచి నేటి వరకు టీడబ్ల్యూజేఎఫ్ చేస్తున్న పోరాటాలను జర్నలిస్టులు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ప్రతి సమస్యపై నికరంగా పోరాడేది ఒక్క టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అన్నారు. ఖమ్మంలో ఇంత భారీ సంఖ్యలో జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరటం హర్షనీయమని పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో ఖమ్మం జర్నలిస్టులను మభ్య పెట్టే రీతిలో కొందరు వ్యవహరించారని ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ ఆరోపించారు. వందల సంఖ్యలో సభ్యత్వం తీసుకొని టీడబ్ల్యూజేఎఫ్ ను బలోపేతం చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకూ యూనియన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**రియల్ ఫైటర్స్ : ఎస్డీ ఖదీర్, దువ్వా సాగర్**

జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పోరాడే రియల్ ఫైటర్స్ టీడబ్ల్యూజేఎఫ్ లో చేరేందుకు ముందుకు రావడం గర్వకారణం అని నూతనంగా యూనియన్ లో చేరిన సయ్యద్ ఖదీర్ , దువ్వా సాగర్ వ్యాఖ్యానించారు. ప్రశ్నించే తత్వం ఉన్న జర్నలిస్టులను కొన్ని యూనియన్లు తట్టుకోలేని స్థితిలో ఉన్నాయని అన్నారు. వృద్ధ జంబూకాలున్న ఆ రెండు యూనియన్ ల నేతలు జర్నలిస్టుల ప్రయోజనాల కన్నా సుప్రయోజనాలకే విలువనిస్తున్నారని వ్యాఖ్యానించారు. అనంతరం యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకత్వం టీడబ్ల్యూజేఎఫ్ చేరే జర్నలిస్టులకు కండువాలు కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావు, ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాగుల్ మీర, విష్ణు, శ్రీధర్, రామకృష్ణ నాయక్, నాగమణి, రామచంద్రమూర్తి, పాష, అర్షద్, ఉపేందర్, ఫయాజ్, శరత్, సతీష్, రిషి, మూర్తి, నర్సింహారావు, పత్తి శ్రీను, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో దొంగ అరెస్టు



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 10 (నినాదం న్యూస్) :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఆటో చోరీ చేసిన దొంగను అరెస్టు చేసినట్లు 1వ టౌన్ ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపారు. ఈ నెల 5న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి కామారెడ్డి జిల్లా సుల్తాన్ రేట్ గ్రామం మద్నూర్ మండలానికి చెందిన అమృత్వార్ మోహన్ తన చిన్నమ్మ డెలివరీ కోసం వచ్చారు. హాస్పిటల్ పార్కింగ్ ఏరియాలో ఆటో నెంబరు ఏపీ 25 ఎక్స్ 7921 ను పార్కు చేసి మరుసటి రోజు 6వ తేదిన ఉదయం వచ్చి చూసే సరికి తన యొక్క ఆటోను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని పోయారని గుర్తించి 1వ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సోమవారం మధ్యాహ్నం 1వ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోధన్ బస్టాండ్ లో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా బర్కత్ పూరకు చెందిన ఖలీద్ బిన్ మహ్మద్ ఆటోను పట్టుకుని పత్రాలు పరిశీలించగా అనుమానం వచ్చి విచారించగా ఆటో దొంగిలించినట్లు గుర్తించారు. ఆటోను స్వాధీనం చేసుకుని ఖలీద్ బిన్ మహ్మద్ ను రిమాండ్ కు తరలించినట్లు ఎస్ హెచ్ వో తెలిపారు.

# ఘనంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం



**ఖమ్మం, మార్చి10(నినాదం న్యూస్):**పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. సోమవారం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కొలువైన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా ఈనెల 8వ తారీకు నుండి 11 వ తారీకు వరకు జరుగు జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది మరియు సోమవారం నాడు ఊరేగింపు ఉత్సవం జరిగింది ఈ సందర్భంగా సోమవారం నాడు టి పి సి సి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ ఫతే మహమ్మద్ స్వామివారిని దర్శించుకున్నారు. వారికి గ్రామ పెద్దలు, డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పూజారులతో మేళతాళాలతో ఎదురు వెళ్లి శాస్త్రోక్తంగా ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. తదనంతరం స్వామివారిని దర్శించుకుని, ఖమ్మం జిల్లాలో విశేష ప్రాచుర్యం పొందిన, మా ప్రాంత పురాతనమైన దేవాలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దేవాలయ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తే బాధ్యత తీసుకుంటానని, స్వామివారి కరుణాకటాక్షాలు వల్ల గ్రామాలు రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకుంటున్నామని రాంరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కాకతీయుల కాలంలో ప్రతిష్టించబడిన నాటి నుండి సాంప్రదాయపరంగా శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమాలు మహాశివరాత్రి తర్వాత వచ్చే పాల్గొన శుద్ధ ఏకాదశి నాడు జరుపుతున్నామని ఎంతో మహిమగల దేవుడని, ప్రతి సంవత్సరం నాలుగు రోజులపాటు జాతర కార్యక్రమం వైభవంగా జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, రాం రెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు రామకృష్ణ, కొంగర మాధవరావు,నల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యనారాయణ భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, మద్దినేని రమేష్, బ,శీలం పుల్లయ్య, బత్తుల నాగరాజు భూక్యా నాగేంద్రబాబు, దిండిగల శబరినాథ్, దొడ్ల వేణు, బత్తుల వీరబాబు, పసుమర్తి సత్యం, కొమ్మినేని అప్పారావు, ధరావత్ అనురాధ బత్తుల వీరబాబు బత్తుల ఉపేందర్ దండగల దేవేంద్ర దొడ్ల మల్లేశం బండి ఉపేందర్ బండి లక్ష్మీనర్సు, బానోతు రామచంద్రు, మొగిలి శ్రీనివాస్ మరియు తదితరులు భక్త బృందం పాల్గొన్నారు.

# హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఉదయ్‌భాస్కర్ సరాబు



**మహేశ్వరం, మార్చి 10 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఉదయ్ భాస్కర్ సరాబు ఎన్నికయ్యారు. సోమవారం సర్వసభ్య సమావేశంలో ఎలక్షన్ అధికారి వరుణ్ చంద్ర బొగ్గరపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశంలో హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నరేష్ కుమార్ మడిశెట్టి ప్రధాన కార్యదర్శి ఎలిగందుల నాగార్జున కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు తనను ఉపాధ్యక్షులుగా ఎన్నికైనందుకు పెద్దలకు అభిమానులకు సంఘం ప్రతినిధులకు కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిరుపేదలకు ఆర్థిక భద్రత నిచ్చేది సీఎంఆర్ఎఫ్



**కుత్బుల్లాపూర్, మార్చి 10 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆదేశాల మేరకు నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు హాజరై 21 లక్షల 46 వేల రూపాయల విలువగల 57 సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదల్లో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆర్థిక భద్రతను ఇస్తుందన్నారు.ఆర్థికంగా సతమతమైతున్న నిరుపేదలకు కాస్త ఉపశమనం కల్పించేందుకు సీఎం సహాయనిది చెక్కులను నేడు లబ్ధిదారులకు అందజేశామన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి అందే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మహమ్మద్ రఫీ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, అర్వ శంకరయ్య, పోలే శ్రీకాంత్, పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, సంపత్ గౌడ్, తెలంగాణ సాయి, యేసు, సుధాకర్, నదీమ్ రాయ్, దుర్గా రావు, మహిళ నాయకురాలు సంధ్య మరియు లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే లక్ష్యంగా స్వర్ణాంధ్ర

- పి-4కు అనుగుణంగా అభిప్రాయ సేకరణ

**విజయవాడ, మార్చి10(నినాదం న్యూస్):** సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర 2047లో భాగంగా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు జీరో పావర్టీ-పీ4 విధానం అమలుకు కసరత్తు జరుగుతోందని.. ఈ ప్రయాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్రఅ2047 విజన్ డాక్యుమెంట్‌లోని పది సూత్రాల్లో మొదటి సూత్రమైన పేదరికం నిర్మూలనం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ (పీ4) విధానానికి ఉగాది నుంచి శ్రీకారంచుట్టనుందని.. ప్రభుత్వం, దాతలు, ప్రజాభాగస్వామ్యంతో పేదరికం లేని సమాజం లక్ష్యంగా ఈ పీ4 విధానం అమలుకానుందని వివరించారు. ముఖ్యంగా యువతకు జ్ఞానం, నైపుణ్యాలు అందించడం, ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు, సుస్థిర ఉపాధి అవకాశాల సృష్టి, వృద్ధికి దోహదం చేసే మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించేందుకు ఇది తోడ్పడుతుందన్నారు. సమాజం నుంచి పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చేపడుతున్న కార్యక్రమాలకు తోడు సామాజికంగా, ఆర్థికంగా పైన ఉన్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా భాగస్వాములను చేయడం పీ4 విధానమని పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంపై ప్రజల నుంచి సూచనలు తీసుకోవడం జరుగు తోందన్నారు. ఈ నెల 25వ తేదీలోగా అభిప్రాయాలు తెలియజేసి.. ప్రతి ఇంటికీ అభివృద్ధి, ప్రతి జీవితానికీ ప్రగతిలో భాగస్వాములు కావాలని, మీ సలహాలను ప్రశంసిస్తూ ఒక ప్రశంసా పత్రం కూడా అందించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# ముల్కనూర్‌లో ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

- గ్రూప్స్ ఉద్యోగాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి




**భీమదేవరపల్లి, మార్చి 10 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో సోమవారం రోజు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కడారి ప్రభాస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టినారు. ఈ నిరసన దీక్షలను జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్ లు ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి అమలులోకి వచ్చిన తర్వాతనే గ్రూప్ 1,2 ల ఫలితాలను విడుదల చేసి నియమకాలు చేపట్టాలని, ఈ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు రేణుకుంట్ల బిక్షపతి, మహిళ నాయకురాలు వేల్పుల పాపక్క, ఐలపాక స్వామి, తాడూరు చిరంజీవి, మట్టెడ లింగయ్య, తూముల స్వామి, గడిపే అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి



**భీమదేవరపల్లి మార్చి 10 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని ప్రజా గ్రంథాలయం వద్ద సోమవారం భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా పలువురు ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మహిళ విద్య ద్వారానే సమాజం మారుతుందని నమ్మిన ఆమె తన భర్త ద్వారా విద్య నేర్చుకుని మహిళా పాఠశాల ఏర్పాటుచేసి మహిళా విద్య కొరకు ఎంతగానో కృషి చేసిన సంఘసంస్కర్త అని పలువురు నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్ హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి అప్పని బిక్షపతి, మాడుగుల అశోక్, కూన యాదగిరి, డాక్టర్ ఏదులపురం తిరుపతి పాల్గొన్నారు.

# సిపిఐ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



**మహేశ్వరం మార్చి 10 (నినాదం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శత జయంతి ఉత్సవాలలో పాల్గొని జయప్రదం చేయాలని బి దత్తునాయక్ సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి తుక్కుగూడ సిపిఐ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కమ్యూనిస్టు పార్టీ చారిత్రక నేపథ్యాన్ని పోరాటాల చరిత్రను కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రజా వ్యతిరేక విధానాలను చర్చించడానికి మార్చి 11న జరిగే సెమినార్ ర్యాలీలలో అత్యధిక భారీ సంఖ్యలో ప్రజలు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని బి.దత్తు నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గారు, ప్రొఫెసర్ హర గోపాల్, పాశం యాదగిరి హాజరవుతారని తెలియజేశారు. ఈ సెమినార్, ర్యాలీలో వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సిపిఐ కందుకూరు మండల కార్యదర్శి రాజు, దేవేంద్ర గౌడ్ , ఎన్ యాదగిరి,బ్రహ్మచారి రమేష్ యాదయ్య అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను..

# త్వరితగతిన పరిష్కరించాలి

- సంబంధిత అధికారులకు ఆదేశాలు చేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి09(నినాదం న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 55 ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్డిఒ సాంబశివరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రోడ్లను పర్యవేక్షించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మార్చి 10 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీలో ప్రజల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అపర్ణ కాలనీ,నూజివీడు కాలనీలలో 2.5 కోట్ల హెచ్ఎండిఏ నిధులతో నూతనంగా నిర్మించిన రోడ్లను స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి పర్యవేక్షించారు. పాదయాత్రలో శ్రీశైలం గౌడ్ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి కేవలం 40 రోజులలోనే హెచ్ఎండిఏ నిధులు 2.50లక్షలతో రాయల్ పార్క్ నుండి నూజివీడు బస్‌స్టాప్ వరకు నూతన రోడ్లు మంజూరైనా సందర్భంగా ఆయా కాలనీలను పర్యవేక్షించారు. అనంతరం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించారు. కాలనీవాసులు కృతజ్ఞత సభ ఏర్పాటు చేసి పది సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకొని మా కాలనీ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మా కల నెరవేర్చారాని కొనియాడారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందాన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మన రాష్ట్రం ఆగం ఐపోయింది అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చెయ్యాలని చూస్తే సహించేది లేదన్నారు.కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కొంపల్లి ప్రజల తరపున ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్, శివకుమార్ గౌడ్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్ రెడ్డి,గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఎర్రోళ్ల కృష్ణ, రాము గౌడ్, ఎత్తిరాజా రావు, కావలి గోపాల్, అంజి ముదిరాజ్, షైక్ ఇబ్రహీం,కాలనీ అధ్యక్షులు నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరమణ,సెక్రటరీ మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి ఈద్గా పునరుద్ధరణ పనులు జరిగేలా కృషి చేస్తా..



- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, మార్చి 10 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీలో ముస్లిం సోదరుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రంజాన్ పండుగ లోపు కొంపల్లి ఈద్గాను పునరుద్ధరించాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఆయన ఈద్గాను పరిశీలించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ లోపు ఈద్గా పనులు పూర్తయి ముస్లిం సోదరులందరూ ఇక్కడే రంజాన్ పండుగ రోజు ప్రార్థనలు చేసేలా కృషి చేస్తానన్నారు.మున్సిపల్ అధికారులు త్వరలోనే పని పూర్తి చేస్తారని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి, షైక్ ఇబ్రహీం, చాంద్ పాషా,ఖదీర్,మహమూద్,మధర్ మియా, పాషా,జబ్బార్,యాసిన్,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను కలిసిన సున్నపు వసంతం



చేవెళ్ల, మార్చి10 (నినాదం న్యూస్): రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన పద్మావతిని టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

- నూతన కమిటీ సభ్యులను సన్మానించిన కాట దంపతులు, నిర్మల జగ్గారెడ్డి



జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 10 (నినాదం న్యూస్): బొంతపల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం గ్రామస్థులకు భక్తి, శ్రద్ధా కేంద్రంగా ఉంది. ఆలయ అభివృద్ధి కోసం నూతన దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించింది. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ తన సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధాశ్రీనివాస్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, భక్తుల సేవలో అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి , డైరెక్టర్స్, యాదగిరి గౌడ్, వీరస్వామి , పోతురాజు ఆశ, గడ్డం జంగారెడ్డి, ఎం. శ్రీనివాస్ గౌడ్, భజరంగ్ సింగ్, పొన్నబోయిన రాజు, పూజారి కృష్ణ, ఎం. వీర మల్లేష్, జి. కోటేశ్వర్ గౌడ్, భాస్కర్ గౌడ్, అశోక్ గౌడ్ ప్రధాన అర్చకులు: ఎం. శివలింగాలు కాట శ్రీనివాస్ గౌడ్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారిని ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే, భక్తుల సౌకర్యార్థం ఆలయంలో వసతి, నీటి సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిటీకి సూచించారు. భక్తుల విశ్వాసానికి అర్హమైన విధంగా ఆలయ నిర్వహణ జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో TGIIC ఛైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి , మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నాగేందర్ గౌడ్, నర్సింగరావు, వడ్డే కృష్ణ, రాజు గౌడ్, గణేష్, మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.


# చూడచక్కని ఆధ్యాత్మిక క్షేత్రం బొంతపల్లి వీరభద్ర దేవాలయం

- నూతన కమిటీ ఆలయ అభివృద్ధికి కృషి చేయండి
- నీలం మధు ముదిరాజ్



జిన్నారం, పటాన్‌చెరు, మార్చి 10 (నినాదం న్యూస్): తనను నమ్ముకున్న భక్తులకు ఆపదలో ఆదుకునే దేవుడు బొంతపల్లి వీరభద్ర స్వామి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి టీజిఐఐసి చైర్మన్, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గార్లతో కలిసి హాజరయ్యారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ప్రతాప్ రెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.... సంగారెడ్డి జిల్లాలో చూడ చక్కని ఆధ్యాత్మిక క్షేత్రం బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం అన్నారు. ఇక్కడ భక్తులు ఏదైనా కోరికలు కోరుకుంటే స్వామి వారి అనుగ్రహంతో వెంటనే వారి కోరికలు ఫలిస్తాయని ప్రజలు నమ్ముతారని తెలిపారు. అంతటి మహత్తు గల దేవాలయ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రతాప్ రెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దేవాలయ కమిటీకి తన మద్దతు ఎల్లవేళలా ఉంటుందని అందరం కలిసికట్టుగా పనిచేస్తూ దేవాలయ అభివృద్ధిలో పాలుపంచుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధారాణి, పిసిసి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, వడ్డే కృష్ణ, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, నాయకులు చంద్రారెడ్డి , రాజు గౌడ్, తిరుమలవాస్, గారెల మల్లేష్, తుడుమ్ శ్రీనివాస్, భిక్షపతి రెడ్డి, అలెటి శ్రీనివాస్, నర్సింలు, వీరేష్, అంబాల గణేష్, నాగరాజు, సుంకరబోయిన మహేష్, భిక్షపతి, గుడి డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న విజయ్ రామ్ రెడ్డి



కుత్బుల్లాపూర్, మార్చి 10 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ బాలయ్య నగర్ లో నగేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో 125 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి పార్టీ ముఖ్య నేతలతో కలిసి హాజరై శుభాకాంక్షలు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు నగేష్, పార్వతి, చిన్న, శ్యామ్, రంజాన్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలు పరిష్కరించాలి

- ప్రజావాణిలో రెసిడెన్సి కాలనీవాసుల వినతి




అల్వాల్. మార్చి 10 (నినాదం న్యూస్): మా కాలనీ సమస్యలు పరిష్కరించాలని రెసిడెన్సి కాలనీవాసులు సోమవారం ప్రజావాణిలో డిసి శ్రీనివాస రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ప్రెసిడెన్సీ కాలనీ అభివృద్ధి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అల్వాల్ సర్కిల్ డిసి శ్రీనివాస్ రెడ్డి గారిని కలసి వినతి పత్రం అందజేశారు. స్పదిందిచిన డిసి శ్రీనివాసరెడ్డి పలు శాకల అధికారులకీ ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకుని కాలనీ సమస్యలను పరిష్కరించాలని ఆయా చాపల అధికారులకు అదేశించారు. ముఖ్యంగా పార్క్ గోడ నిర్మాణం, డ్రైనేజీ సమస్య, పారిశుధ్యం, కుక్కల బెడద, తాగునీరు కొరత, వీధి దీపాలు సమస్య గురించి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జి.బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్రా శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు సంకేత్ కులకర్ణి పలువురు పాల్గొన్నారు.

# మహిళ లోకానికి దిక్సూచి సావిత్రిబాయి పూలే..

- నీలం మధు ముదిరాజ్
- సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



జిన్నారం/పటాన్‌చెరు, మార్చి 10 (నినాదం న్యూస్): విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి చదువుకునేలాగా ప్రోత్సహించిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి దిక్సూచి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చిట్కుల్‌లోని ఎంఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళల హక్కుల సాధనలో ఆమె కీలకపాత్ర పోషించారన్నారు. మహిళలు చదువుకోవాలని వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుతకాలంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆ మహనీయురాలు చేసిన కృషి తోనే సాధ్యమైందన్నారు. ఆ మహనీయురాలి జయంతిని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజాప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.

# సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శం

- అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, సున్నపు ప్రవీణ్
- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు



చేవెళ్ల, మార్చి 10(నినాదం న్యూస్): నేటితరం మహిళలు సావిత్రి బాయి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని అలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బ్యాగరి ప్రభాకర్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ అన్నారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మహిళల కోసం సావిత్రి బాయి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు విద్యాబోధన చేయడం జరిగిందన్నారు. తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యాబోధన అందించారని తెలిపారు. మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి మహిళలకు విద్యా బుద్ధులు నేర్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి ఆ రోజుల్లో మహిళల్లో చదువు ద్వారా చైతన్యం పెంపొందించాలని శ్రమించిన మహానాయకురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా కోశాధికారి ఎంజాల వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు తేరుపల్లి ప్రవీణ్, నియోజకవర్గం అధ్యక్షులు ఏర్పుల యాదగిరి, ఆలిండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కావలి గణేష్, సన్నపు నర్సింలు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పద్మ రాఘవల్లి, ఉపాధ్యాయులు దుర్గామని, జ్యోతి, సుభద్ర, నాగసంధ్య తదితరులు ఉన్నారు.

# రానున్న బడ్జెట్‌లో విద్యారంగానికి.. 30% నిధులు కేటాయించాలి



- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టిన ఎస్ఎఫ్ఐ నాయకులు

చేవెళ్ల, మార్చి 10 (నినాదం న్యూస్): రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ,ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేల మంది బడుగు బలహీన వర్గాల విద్యార్థులు స్కాలర్షిప్, రియంబర్స్ మెంట్ పై ఆధారపడి చదువుతున్నారని ఆ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని, లేనిపక్షంలో వేలమంది విద్యార్థులతో అసెంబ్లీ ముట్టడిస్తామని అన్నారు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ళ డివిజన్ కమిటీ నాయకులు సమీర్, చరణ్ గౌడ్, చందు , చారి, వినీత్, ఆదిత్య , విష్ణు గుప్తా, ఇర్ఫాన్, వివేకానంద, శశి, ఆకాష్, సోఫాయాన్, విష్ణు,శివ, నవీన్ ,కార్తీక్, మైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిరంగాల్లో రాణించాలి

- మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి



చేవెళ్ల, మార్చి10(నినాదం న్యూస్): యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మిర్జాగూడ గ్రామానికి చెందిన గౌరీ శంకర్ నూతనంగా ఏర్పాటు చేసిన విజయ ఫోటో స్టూడియోను సోమవారం చేవెళ్ల సహకార సంఘం చైర్మన్, మాజీ సర్పంచ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూసి సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరూ తమ కాళ్లపై వారు నిలబడేలా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. ప్రొప్రైటర్ గౌరీ శంకర్ వ్యాపార రంగాలలో రాణించి ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి,గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మిర్జాగూడ గ్రామ రేషన్ డీలర్ గోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మలపల్లి జనార్ధన్, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లు భీమయ్య, నర్సింహులు, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గ్రామస్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

# భావనాఋషి హౌసింగ్ సొసైటీ వారిపై.. ల్యాండ్ గ్రాపింగ్ కేసులు

- తప్పుడు పత్రాలు సృష్టించి విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు ప్రయత్నం..
- 710 సర్వే నెంబర్ మొత్తం ప్రభుత్వ భూమి
- కాప్రా మండల పరిధి ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు
- తహసీల్దార్ సుచరిత





తహసీల్దార్ సుచరిత

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి10(నినాదం న్యూస్): కాప్రా మండల పరిధి భావనాఋషి కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ.. లేఔట్ కు ఎదురుగా ప్రధాన రహదారి వెంట కాళీగా ఉన్న 2 ఎకరాల 10 గుంటలు ప్రభుత్వ భూమి అని ఎంఆర్ఓ సుచరిత పేర్కొన్నారు. అది 710 సర్వే నెంబర్.. పూర్తిగా ప్రభుత్వ భూమి అని ఆమె అన్నారు. రహదారికి అవతల వైపు 158 సర్వే నెంబర్ భూమి.. భావనాఋషి సొసైటీ నిర్వాహకులు అది 158 సర్వే నెంబర్ భూమి అంటూ పత్రాలు సృష్టించి కోర్టును కూడ నిమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడ వారు షెడ్లు వేసి కబ్జాకు ప్రయత్నం చేయగా పలు మార్లు తాము కూల్చి వేయడం జరిగింది అన్నారు. సొసైటీ నిర్వాహకుల పై చట్టపరమైన చర్యల్లో బాగంగా లీగల్ నోటీస్ లు ఇచ్చి ల్యాండ్ గ్రాఫింగ్, బైండ్ ఓవర్ కేసులు పెట్టామని ఆమె తెలిపారు. ప్రభుత్వ భూమి కొట్టేసేందుకు ప్రయత్నాలను అడ్డుకుంటున్నందుకు రెవెన్యూ అధికారులపై తప్పుడు ఆరోణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు పాలుపడితే ఎంతటి వారైనా సరే సహించేది లేదని ఈ సందర్భంగా ఎంఆర్ఓ సుచరిత హెచ్చరించారు. కాప్రా మండల పరిధి లో పెద్ద మొత్తంలో ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. వాటిని కాజేసేందుకు ల్యాండ్ గ్రాఫర్స్ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణకు సంబంధించి తమకు నిర్దిష్టమైన ఆదేశాలు ఉన్నాయని అవసరమైన కాడ భూమి చుట్టూ కంచె వేసి బోర్డులు పెడుతున్నాం అన్నారు.




# వ్యవసాయ డీలర్ల వద్ద తనిఖీలు



మహేశ్వరం, మార్చి 10 (నినాదం న్యూస్): కందుకూరు మండలం పరిధిలోని వ్యవసాయ డీలర్ అట్‌ఔట్ లేట్ వద్ద రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు, మండల వ్యవసాయ అధికారి లావణ్య తో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ .. యాసంగి సీజన్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కందుకూరు లో 96 టన్నుల యూరియా వివిధ రిటైల్ డీలర్లు వద్ద 90 టన్నుల యూరియా నిలువలు సరిపడా ఉన్నాయని పేర్కొన్నారు. వరి మొక్కజొన్న కూరగాయల పంటలకు సరిపడా యూరియా నిలువలు ఉన్నందున రైతులు ఇబ్బంది పడిన అవసరము లేదని పేర్కొన్నారు. మార్చి నెల ఆఖరు వరకు యూరియా డిమాండ్ ఉందన్న మండలం వ్యవసాయ అధికారికి మండలంలో పిఏసిఎస్, ఏపీఎస్ కె మరియు రిటైల్ డీలర్ల వద్ద దానికి అనుగుణంగా మరియు నిలువలు ఉండేందుకు చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది డీలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నాయకుడికి ఘన నివాళులు



అల్వాల్, మార్చి 10 (నినాదం న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ మూడుసార్లు బిఎంఎస్ మాజీ అధ్యక్షులు శంకరన్న అనారోగ్యంతో మరణించాడు. ఆయన డ్రైవర్ ఉద్యోగం గా చేస్తూ కార్మిక నాయకుడిగా ఎదిగాడు .కార్మికులకు ఎన్నో సేవలను అందించాడు. ఆయన సేవలను జ్ఞాపకం చేసుకుంటూ ఆయన ఆశయాలను నెరవేర్చాలని కార్మికులను కోరారు. అల్వాల్ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, సూపర్డెంట్ స్వామి , నారాయణరావు ,లలిత్ కుమార్ మాజీ బి ఎం ఎస్ నాయకులు స్వామి, జానీ, సాయిలు, ఏఐటియుసి నాయకులు శ్రీనివాస్, తిరుపతి, ఔట్సోర్సింగ్ కార్మికుల ప్రెసిడెంట్ వెంకటేష్, కార్మికులు పాల్గొన్నారు.

# కొలను హనుమంత రెడ్డిని కలిసిన నూతన కమిటీ సభ్యులు



కుత్బుల్లాపూర్, మార్చి 10 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ మైసమ్మ నగర్ బి -బ్లాక్ నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైన అధ్యక్షులు బస్వప్ప, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధి కారి శ్రీకాంత్ యాదవ్, వెంకటేష్, సంతోష్, రాములు, సాయి ,ప్రేమ్ లు నూతనంగా ఎన్నికైన సందర్భంగా సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్, బుచ్చి రెడ్డి పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన



చేవెళ్ల, మార్చి10(నినాదం న్యూస్): శుక్ల పక్ష ఏకాదశి పురస్కరించుకుని ప్రతి మాసం నిర్వహిస్తున్న నగర సంకీర్తనలో భాగంగా సోమవారం చేవెళ్ళ పట్టణంలో రామ భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం, శ్రీరామ జయ రామ జయ జయ రామ విజయ మహా మంత్రం స్మరిస్తూ పురవీధులలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా చేవెళ్ల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి భజన మండలి అధ్యక్షులు మల్గారి నరోత్తం రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మ ముహూర్తం కాలంలో సంకీర్తన చేయడం వలన భౌతిక, లౌకిక, ఆధ్యాత్మికంగా ప్రతి మనిషి మనసులో సంకీర్తన జరిగే ప్రాంతంలో సానుకూల వాతావరణం ఏర్పడి, పవిత్రత కేకూర్చి మానసిక ఆనందాన్ని, శక్తిని ఇస్తుందన్నారు. ప్రతి నగరం, గ్రామాల్లో భగవాన్ నామస్మరణ సంకీర్తన కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రామభక్తులు చేగూరి భోజిరెడ్డి, బండారి శైలజ ఆగిరెడ్డి, గవ్వల మల్లేష్, చిలుకూరి శ్రీనివాస్, దేవర రమణారెడ్డి, చాకలి మల్లేష్, బండారి రామ్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, వెంకటేష్ పాగా, హరి కృష్ణ (అశోక్), అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సౌకర్యం కల్పించాలని నిరసన

- సమస్య పరిష్కరించకుంటే నిరసన దీక్షలు చేపడతాం
- కాంగ్రెస్ నేత కసుబోజుల వెంకన్న



**జమ్మికుంట, మార్చి 10 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు తమకు రోడ్డు సౌకర్యం కల్పించాలంటూ జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న మాట్లాడుతూ,మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మూడవ అదనపు లైన్ వేయడంతో రైల్వే అధికారులు తమకు సంబంధించిన స్థలాన్ని స్వాధీనం చేసుకొని గోడ నిర్మించడంతో పాటు డ్రైనేజీని ఏర్పాటు చేస్తున్నారు. దీనివలన కొత్తపల్లి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 12 ఫీట్ల స్థలము ఉన్నప్పటికీ దానిని రోడ్డుగా చేసి ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేయాలని గత కొద్ది రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ కు వినతి పత్రం అందజేశారు. అయినప్పటికీ ఒక కమిషనర్ స్పందించకపోవడంతో సోమవారం కమిషనర్ కార్యాలయం ఎదుట గ్రామస్తులు నిరసనకు దిగారు. అధికారులు వెంటనే స్పందించి తమకు ఉన్న స్థలాన్ని కేటాయించాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

## ఘనంగా స్వయంభు లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



**జమ్మికుంట, మార్చి 10 (నినాదం న్యూస్) :** ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామంలో వెలిసిన స్వయంభు లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను ఆలయ నిర్వహకులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. కోరిన కోరికలు తీర్చే స్వయంభు లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం నవవిధ అభిషేకాలతో లక్ష్మీ నరసింహ స్వామి వారిని వేదమంత్రోచ్ఛారణల మధ్య అభిషేకించారు. అతి పురాతనమైన చరిత్ర ఉన్న లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రోజున లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు, ఆలయ అర్చకులు ప్రదీప్ శర్మ తెలిపారు. బుధవారం రోజున లక్ష్మీనరసింహస్వామి ఊరేగింపు తో పాటు బండ్లు తిరిగే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమాలకు వివిధ ప్రాంతాలలోని ప్రజలు అధిక సంఖ్యలో తరలి వస్తారని ఆలయ చైర్మన్ చిట్ల చంద్రమౌళి, మాజీ సర్పంచ్ చిట్ల నాగన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవాల అనంతరం కోనేరు ఏర్పాటుతో పాటు ఆలయ గోపురం ఏర్పాటు చేసేందుకు దాతలు సహకరించి ముందుకు రావాలని వారు కోరారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**జమ్మికుంట, మార్చి 10 (నినాదం న్యూస్):** అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ,పెన్నులు పంపిణీ చేశారు. వీణవంక మండలం, బొంతుపల్లి గ్రామానికి చెందిన కీ,శే,లు జున్నూతుల కౌసల్య స్మారకార్థం వారి 5 వ వర్ధంతిని పురస్కరించుకొని వారి భర్త జున్నూతుల నారాయణరెడ్డి, వారి కుమారుడు జున్నూతుల రాఘవరెడ్డి ప్రధానమంత్రి సురక్ష అధికారి, మామిడాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ,పెన్నులు అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో వీణవంక మండల విద్యాధికారి శోభారాణి చేతుల మీదుగా పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ నారాయణరెడ్డి, ప్రధానమంత్రి ముఖ్య భద్రత అధికారి రాఘవరెడ్డి, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారికి అభినందనలు తెలుపుతూ విద్యార్థిని, విద్యార్థులు టీవీలకు ,సెల్ ఫోన్ లకు ఆకర్షితులు కాకుండా మంచి చదువులు చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని తెలియజేసి అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారిని అభినందిస్తూ ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్ ,ముఖ్య సలహాదారుడు అంకతి వేణు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మహేశ్వర శర్మ, సంగీత వేణుగోపాల్ ,వనజ,శ్యామల, సరోజన రమ మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రికెట్ అభిమానులపై ఎలాంటి లాఠీచార్జి జరగలేదు

**-కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకట్ స్వామి**



**కరీంనగర్, మర్చి 10 (నినాదం న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ లో విజబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రధాన కూడళ్ళు జంక్షన్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చర్యలు అమల్లో ఉన్న సంగతి విధితమే. చాంపియన్స్ ట్రోఫీ కొరకు ఆదివారంనాడు జరిగిన క్రికెట్ మ్యాచ్ నందు భారత జట్టు గెలుపొందిన సందర్భంగా కరీంనగర్ గీతాభవన్ చౌక్ నందు కొంతమంది క్రికెట్ అభిమానులు గుంపుగా ఏర్పడి నినాదాలు చేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ తరుణంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడినందున, అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు గుంపుగా ఏర్పడిన క్రికెట్ అభిమానులను ట్రాఫిక్ రెగ్యులరైస్ చేసేందుకు స్నేహపూర్వకంగా మాత్రమే అక్కడి నుంచి పంపించి వేసామని, అక్కడ ఎటువంటి లాఠీచార్జ్ జరగలేదని, సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవాలను, అసత్య ప్రచారాలను నమ్మవద్దని టౌన్ ఏసిపి వెంకట్ స్వామి తెలిపారు.అంతేకాకుండా వాస్తవాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు చేసే వారిని గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు కూడా తీసుకోబడతాయని హెచ్చరించారు.

## విగ్రహం ముసుగు తొలగించని మున్సిపల్ అధికారులు



**కరీంనగర్, మర్చి 10(నినాదం న్యూస్):** కరీంనగర్ లో ఎమ్మెల్సీ ఎలక్షన్ సందర్భంగా అన్ని రాజకీయలో నాయకలో విగ్రహాలకు కి మున్సిపల్ అధికారులు బట్టతో కప్పడం జరిగింది. కాని ఎలక్షన్ కోడ్ పూర్తి అయినంక కూడ నగరంలోని స్థానిక రాజీవ్ చౌక్ ప్రాంతంలోని రాజీవ్ గాంధీ విగ్రహం పై ముసుగును తొలగించలేదు. ఈ విషయాన్ని గ్రహించిన యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖలీమ్, సెక్రటరీ అసెంబ్లీ సద్దాం హుస్సేన్ తో కలిసి వెంటనే స్పందించి రాజీవ్ గాంధీ విగ్రహం మీద కప్పిన బట్ట తీసేసి తుడిసి పూలు మాల దండ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాజీ మహమ్మద్ కలీం,సద్దాం ఇమ్రాన్, శభాష్,జకి,పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు గ్రూప్స్ ఫలితాలను ఆపాలి

- బేడ బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు



**జమ్మికుంట, మార్చి 10 (నినాదం న్యూస్):** గ్రూపు1, గ్రూప్ 2, గ్రూప్3లతో పాటు అన్ని రకాల ఫలితాలు నిలుపుదల చేయాలని బేడ బుడగ జంగంబి జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అతి త్వరలో పూర్తి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటిస్తూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తికాక ముందే నేడు గ్రూప్1 ఫలితాలు ప్రకటించడం, అదేవిధంగా ఈనెల 11న గ్రూప్ 2, 14న గ్రూప్ 3 అదేవిధంగా ఈనెల 17న హాస్టల్ వార్డెన్ ఆఫీసర్, ఈనెల 19న ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ ఫలితాలు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిందన్నారు. అంటే ఎస్సీ వర్గీకరణ జరగక ముందే అన్ని రకాల ఉద్యోగాలు పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారని మండిపడ్డారు. సీఎం ఆదేశాలతో మన ఎస్సీ వర్గానికి మొత్తం తీవ్ర అన్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు ఆ చట్టం జీవో రూపంగా వచ్చి అమలు జరిగేంత వరకు గ్రూపు1, గ్రూప్ 2, గ్రూప్ 3 అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎలక్షన్ ముందు ఎస్సీ రిజర్వేషన్ శాతం 15% ఉన్నదాన్ని 18 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని త్వరలో అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ విషయంలో చట్టబద్ధత చేసే సమయంలో 15% ఉన్న ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 18 శాతానికి పెంచి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నామన్నారు. అదేవిధంగా గ్రూపులో ఉన్న 15 కులాలు అన్ని రంగాలలో వెనకబడిపోయార, కనుక జనాభా ధమాస ప్రకారం కాకుండా సుప్రీంకోర్టు ఇచ్చిన సూచన ప్రకారం మరో రెండు శాతం రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వేణు కోరారు. అదేవిధంగా ఏ గ్రూపులో ఉన్న 15 కులాలకు అన్ని రంగాలలో వెనుకబడిపోయారు కనుక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 15 కులాల్లో మేజర్ కులమైన బేడ బుడగ జంగాలకు చైర్మన్ పదవి ఇచ్చి పదివేల కోట్ల రూపాయలు నిధి ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పత్తి భాషా శివ, రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వానరాశి వెంకట్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం ముత్తు, చింతల అంజి, సిరిగిరి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్‌ను ఆవిష్కరించిన వీసీ



**కరీంనగర్, మర్చి 10(నినాదం న్యూస్):** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు , యువ వీరకిశోరాల బలిదాన దినోత్సవం సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని నిఫా ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈనెల 16 నుండి 23వ తేదీ వరకు చేపట్టనున్న రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్ ను సోమవారం రోజున శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఆనాడు దేశం కోసం, బ్రిటిష్ పాలన కబంధహస్తాల నుండి దేశాన్ని రక్షించుకోవడానికి ప్రాణాలర్పించి , త్యాగధనులైన ఎందరో మహానుభావులు ఉన్నారని , వారు దేశం కోసం చేసిన త్యాగాలు మరవలేవన్నారు. వారి స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే దేశ సమైక్యత , సమగ్రతను కాపాడుతూ సాంస్కృతి క సాంప్రదాయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత యువతపైనే ఉందన్నారు. నిఫా అధ్యక్ష, కార్యదర్శులు కే యాదవ రాజు, కోలగని శ్రీనివాస్ లు స్వాతంత్ర సమరయోధులు సర్దార్ భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖ దేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో , భారతదేశంలో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు,800 జిల్లాలలో మార్చి 16 నుండి 23 వరకు అంతర్జాతీయ రక్తదాన శిబిరాల నిర్వాహనకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ జె రవికుమార్, ఓ ఎస్ డి . డి ఆర్ హరికాంత్ , ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ గోపికృష్ణ, నిఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మంచినీటి కూలర్ వితరణ

- దాతృత్వం చాటుకున్న కార్తికేయ హాస్పిటల్ యాజమాన్యం
- వేసవిలో విద్యార్థులు ఇబ్బంది పడకూడదు... డాక్టర్ ముక్క శరత్



**జమ్మికుంట,మార్చి 10,( నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు విద్యార్థుల త్రాగునీటి సౌకర్యార్థం కోసం కళాశాల పూర్వ విద్యార్థి కార్తికేయ హాస్పిటల్ యజమాని డాక్టర్ ముక్కశివకుమార్ 50 వేల రూపాయల విలువగల త్రాగునీటి ప్యూరిఫైయర్ తో పాటు కూలర్ వితరణ చేశారు. ముక్క శివకుమార్ తనయుడు డాక్టర్ ముక్క శరత్ చేతుల మీదుగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ రామస్వామి, కళాశాల అధ్యాపకులు ముక్క శరత్ ను అభినందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముక్క శివకుమార్ ను కళాశాల పూర్వ విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని కళాశాల అభివృద్ధికి సహాయం చేయాలని కోరారు. విద్యార్థులు కళాశాల సిబ్బంది ముక్కా శివకుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డా.శరత్ మాట్లాడుతూ తాగునీటి వసతిని సద్వినియోగం చేసుకోవాలని కొరారు. తమ కార్తికేయ హాస్పిటల్ లో జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలు అందించగలనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ క్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ ఎస్ ఓదేలు కుమార్ , అకాడమిక్ కోఆర్డినేటర్ మరియు కళాశాల పూర్వ విద్యార్థుల కన్వీనర్ డాక్టర్ కే రాజేంద్రం, సి పి డి సి సభ్యులు అన్వర్, ఈసీ మెంబర్ రంగారెడ్డి, అధ్యాపకులు డాక్టర్ కే గణేష్, రాజ్ కుమార్, రవి ప్రకాష్, డాక్టర్ రవి,కిరణ్ కుమార్, ఉమా కిరణ్, మాధవి, సాయి, రమేష్, కళాశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థుల సృజనాత్మకతకు పట్టం

- ఉప కులపతి యు.ఉమేష్‌కుమార్



**కరీంనగర్, మార్చి 10(నినాదం న్యూస్):** పారమిత విద్యాసంస్థలలో విద్యార్థుల సృజనాత్మకతకు పట్టం: ఘనంగా ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ఎగ్జిబిషన్, అవార్డుల ప్రదానోత్సవం స్థానిక మంకమ్మతోట లోని పారమిత ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాస ప్రదర్శన ఇంటర్ పి. బి. ఎల్ ముగింపు వేడుకలలో శాతవాహన విశ్వవిద్యాలయ ఉప కులపతి యు.ఉమేష్ కుమార్ ముఖ్య అతిథి గా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు 275 మంది విద్యార్థులు పాల్గొన్న 55 ఉత్తమ ఇన్నోవేటివ్ గ్రూప్ ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. పరిశోధన, సామాజిక శాస్త్రాల అనుసంధానం, మరియు సేకరణ వంటి వివిధ విభాగాల్లో ఈ ప్రాజెక్టులు విద్యార్థుల నైపుణ్యాలను, జ్ఞానాన్ని, మరియు ప్రతిభను చాటి చెప్పాయి. ఈ 55 ప్రాజెక్టులు ఈ నెల ప్రారంభంలో జరిగిన ఇంట్రా ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ స్కూల్ ఎగ్జిబిషన్ నుండి ఎంపిక చేయబడ్డాయి, ఇందులో 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ మహారాష్ట్రలోని ప్రముఖ విద్యాసంస్థల నుండి వచ్చిన నిపుణుల బృందం ఈ ప్రాజెక్టులను మూల్యాంకనం చేసింది. ప్రతి తరగతి నుండి మొదటి మూడు ప్రాజెక్టులను వారి సృజనాత్మక విధానం, అత్యుత్తమ పనితీరు, వినూత్న పరిష్కారాల ఆధారంగా ఎంపిక చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఉమేష్ కుమార్ విజేతలకు అవార్డులు మరియు సర్టిఫికేట్లు అందజేశారు. విద్యార్థుల సృజనాత్మకతను, కృషిని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం సహకారం వంటి ముఖ్యమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, ప్రాచీ, టి.యస్.వి.రమణ, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సత్య సాయి సదన్‌లో ప్రభుత్వ వైద్య సేవలు

- ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి
- డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు



**జమ్మికుంట,మార్చి 10 ( నినాదం న్యూస్ ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరం నిర్వహించారు.. పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన తప్పనిసరిగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ డిసీజెస్ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు డ్రైడే మీద టిబి నిక్షయ్ శివిర్ 100 రోజుల ప్రణాళికలో టిబి మీద అవగాహన కల్పించడం జరిగింది, దివ్యాంగులమని ఎవరు అధైర్య పడవద్దని మనోధైర్యంతో అధికమించాలని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని విద్యార్థులకు మనోధైర్యాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు కల్పించారు..ఈ వైద్య శిబిరంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ మహోన్నత పటేల్, శ్యాం నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, సూపర్వైజర్ అరుణ, పాఠశాల ప్రిన్సిపాల్ రాజు ఆరోగ్యశాఖ సిబ్బంది సరళ,రజిత, ఆశాలు తదితరులు పాల్గొన్నారు..

## మహిళా ఉద్యోగుల సేవలు భేష్

**అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్**



**కరీంనగర్, మర్చి 10(నినాదం న్యూస్):** జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగానికి తోడ్పడుతున్న మహిళా ఉద్యోగుల సేవలు భేష్ అని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు.అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. కలెక్టరేట్ మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలు విజయవంతంగా నెరవేరుస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను అమలు చేయడంలోనూ మహిళా ఉద్యోగులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ లోనే మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ స్కూల్ విద్యార్థులకు ఒలంపియాడ్లో అత్యుత్తమ ఫలితాలు



**కరీంనగర్, మర్చి 10(నినాదం న్యూస్):** విద్యార్థులకు సామాజిక అవగాహన చాలా అవసరమని, దానిద్వారా సమాజం గురించి అవగాహన పెరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో నిర్వహించినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పలు పోటీ పరీక్షలలో జనరల్ నాలెడ్జ్ చాలా కీలకంగా వ్యవహరిస్తుందని, వాటిలో విజయాలు సాధించడానికై ఎంతగానో ఉపకరిస్తుందని వారు అభిప్రాయ పడ్డారు. ప్రతి విద్యార్థి సమాజంలోని విషయాలను సమగ్రంగా సముచితంగా తెలుసుకోవాలని వారు చెప్పారు. ఇందులోని విషయాలు కేవలం ఇప్పటికే కాకుండా రాబోయే రోజులకు కూడా చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులు జి.కె.లోని విషయాలను క్రమం తప్పకుండా పుస్తకపఠనం మరియు వార్తా పత్రికలను చదవడం ద్వారా పెంపొందించు కోవాలని వివిధ సంస్థల వారు నిర్వహించేటు వంటి పలు ప్రతిభా పరీక్షలలో ఘన విజయాలు సాధించి ఇతరులకు దీటుగా నిలవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, మార్చి 10 (నినాదం న్యూస్)** సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ,కార్యక్రమాన్ని సోమవారం రోజు కరీంనగర్ కళాభారతి లో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని సర్వాయి పాపన్న జిల్లా మహిళా అధ్యక్షురాలు తాళ్ల పెల్లి సంధ్య గౌడ్ , సర్దార్ సర్వాయి పాపన్న రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరుశురాములు గౌడ్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్దార్ సర్వాయి పాపన్న రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరుశురాములు గౌడ్ హాజరై నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొడూరు పరశురాములు గౌడ్ మాట్లాడుతూ... మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలు విజయవంతంగా నెరవేరుస్తున్నారని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో 250 మంది మహిళ కళాకారులకు ప్రశంసా పత్రం, సాలువాలతో సన్మానం చేయడం జరిగింది. సర్వాయి పాపన్న రాష్ట్ర మాజీ అధ్యక్షులు కలర్ సత్తన్న గౌడ్, సర్వాయి పాపన్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపునూరి మల్లేశం గౌడ్, రాష్ట్ర నాయకులు సింగం సత్తన్న గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, కర్బుజ తిరుపతి గౌడ్, కోల లక్ష్మణ్ గౌడ్, సర్వాయి పాపన్న జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర పరుశు రాములు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

# పోషకాల బాహుబలి అంబలి

## రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం



రాగి అంబలి ఒక ఆరోగ్యకరమైన వంటకం. ఇది రాగుల నుండి తయారవుతుంది. మీరు ఆరోగ్య ఉండేందుకు ఇది చాలా ఉపయోగపడుతుంది. ఉదయం అల్పాహారంగా దీన్ని తీసుకోవచ్చు. ఇది మీ రోజుని ఆరోగ్యంగా ప్రారంభించడానికి సహాయం చేస్తుంది. రాగుల్లో ఫైబర్, ప్రొటీన్లు, కాల్షియం, అనేక ఇతర ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రాగులు అధిక మొత్తంలో ఉండే డైటరీ ఫైబర్ పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. మీ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. దీని తయారీ కోసం.. రాగులను కొంత పరిమాణంలో తీసుకుని వాటిని కొన్ని గంటల పాటు నీటిలో నానబెట్టుకోవాలి. ఆ తర్వాత బాగా ఎండబెట్టుకోవాలి. అనంతరం తర్వాత పొడి చేయాలి. మొదట ఒక గిన్నెలో నీళ్లు పోయాలి. రాగిపిండి కలిపి ఉండల్లేకుండా చేయాలి. అందులోనే బియ్యప్పిండి, సజ్జపిండి, జొన్నపిండి, రుచికి సరిపడా ఉప్పు కూడా వేసుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద పెద్ద గిన్నె పెట్టి మూడు గ్లాసుల నీళ్లు పోసుకోవాలి. ఆ తర్వాత బాగా వేడి అయిన తర్వాత ముందుగా కలిపి పెట్టుకున్న రాగి పిండి మిశ్రమాన్ని అందులో వేసుకోవాలి. ఉండలు లేకుండా బాగా కలుపుకోవాలి. చిన్న మంట మీద ఉడికించాలి. కొంచెం చిక్కగా మారిన తర్వాత.. స్టౌవ్ ఆఫ్ చేయాలి. ఉదయం పూట తీసుకుంటే చాలా బలంగా తయారవుతారు. వేసవిలో కడుపులో చల్లగా ఉంటుంది. అంబలి తీసుకుంటే.. ఎండలతో వచ్చే సమస్యలను దూరం చేస్తుంది. ఇందులో ఐరన్, ఫైబర్, ఖనిజాలు, అయోడిన్ పుష్కలంగా ఉంటాయి. పిల్లలకు కూడా ఆరోగ్యానికి మంచిది. రాగి అంబలితో శరీరానికి చాలా బలం. శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. శరీరంలో అధిక వేడిని తగ్గిస్తుంది. ఉదయం పూట రాగి అంబలి ఒక్క గ్లాస్ తాగినా.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.




## కాలిఫ్లవర్ కాడల పచ్చడి



కావలసిన పదార్థాలు : కాలిఫ్లవర్ కాడలు: పెద్ద కప్పు, మిరపకాయలు: అయిదారు, మినుపపప్పు: టేబుల్ స్పూను. శనగపప్పు: టేబుల్ స్పూను, మెంతులు: పావు టేబుల్ స్పూను, ఆవాలు: అర టేబుల్ స్పూను, చింతపండు రసం: రేగుపండు అంత, కొత్తిమీర: నాలుగు రెబ్బలు, ఇంగువ: కొద్దిగా, పోపుగింజలు: స్పూను, నూనె: రెండు స్పూన్లు, ఉప్పు: రుచికి సరిపడా

**తయారీ విధానం :**
ముందుగా కాలిఫ్లవర్ కాడలను తీసుకుని బాగా కడగాలి. తర్వాత సన్నగా తరిగి బాణట్లో వేసి కాస్త వేగనిచ్చి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు పొయ్యి మీద బాణలి పెట్టి కొద్దిగా నూనె వేసి మినుపపప్పు, శనగపప్పు, మెంతులు, ఆవాలు వేసి వేగనివ్వాలి. తర్వాత సగానికి కోసిన పచ్చి మిరపకాయల్ని కూడా జోడించి నాలుగు నిమిషాలు ఉంచి దించేయాలి. కాస్త చల్లారనిచ్చి మిక్సీలో వేసి మెత్తగా అయ్యేలా పట్టాలి. ఇప్పుడు చల్లారిన కాలిఫ్లవర్ కాడలను మిక్సీలో వేసి ఓ రెండు తిప్పులు తిప్పాలి.

అంటే మరీ ముద్ద కాకుండా కచ్చాపచ్చాగా కొబ్బరి పచ్చడిలా ఉండాలన్న మాట. తర్వాత బాణట్లో కాస్త నూనె వేసి పోపుగింజల్ని చిటపటలాడనిచ్చి, తర్వాత కొంచెం ఇంగువ చల్లి ఈ పచ్చడి ముద్దను అందులో వేయాలి. చివర్లో సన్నగా తరిగిన కొత్తిమీర రెమ్మల్ని కూడా కలుపుకొంటే... కాలిఫ్లవర్ కాడల పచ్చడి రుచిచూడొచ్చు!



# పుదీనా మజ్జిగతో ఆరోగ్యం

*వేసవికాలంలో శరీరానికి చలువ చేసే ఆహారాలను తినాలి. అందులో ముఖ్యమైనది మజ్జిగ. పొట్టను చల్లబరిచి జీర్ణ క్రియను మెరుగుపరిచే ఆహారం ఇది. మీరు ప్రతిరోజూ వేసవిలో పుదీనా మజ్జిగ తాగితే ఎంతో ఆరోగ్యం. పుదీనా మజ్జిగలో, ఇంగువను చిటికెడు కలిపి వేసుకొని తాగితే ఇంకా మంచిది. గ్యాస్, ఎసిడిటీ, పొట్ట ఉబ్బరం వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.*

**మజ్జిగ ఇలా తయారు చేయండి...**
పుదీనా మజ్జిగ కోసం ఇంట్లో ఉన్న పెరుగుతోనే మజ్జిగను చిలకండి. ఒక గ్లాసులో ఆ మజ్జిగను వేసి గుప్పెడు పుదీనా ఆకులు, మిక్సీలో రుబ్బి వాటిని కూడా వేయండి. పుదీనాతో పాటు ఒక పచ్చిమిరపకాయను కూడా వేసి రుబ్బితే రుచిగా వస్తుంది. ఇప్పుడు స్టవ్ మీద చిన్న కళాయి పెట్టి ఒక స్పూను ఆవాల నూనె వేయండి. ఆ నూనెలో జీలకర్ర ఇంగువ వేసి వేయించి ఈ మజ్జిగలో కలిపేయండి. ఇది బాగా చల్లబడ్డాక దాన్ని తాగేందుకు ప్రయత్నించండి. ఇది పొట్టలోని వేడిని పీల్చేస్తుంది. జీర్ణ సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. ప్రతిరోజు ఉదయం ఇలా పుదీనా మజ్జిగను తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

**మజ్జిగతో ఆరోగ్యం...**
మజ్జిగ ఎంతో ఆరోగ్యకరం. అందులో మనం వేసిన పుదీనా, ఇంగువ, ఆవాల నూనె ఇవన్నీ కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. పుదీనా ఆకులు మన శరీరాన్ని వికారం నుండి కాపాడతాయి. గ్యాస్టిక్ సమస్యను కూడా దూరం చేస్తాయి. తలనొప్పిని తగ్గిస్తాయి. బరువు తగ్గేందుకు కూడా సహాయపడతాయి. కాబట్టి మజ్జిగలో పుదీనా వేసుకొని తాగితే ఎంతో ఆరోగ్యం. మజ్జిగలో వేసిన ఇంగువ కూడా మనకు శ్వాస సంబంధ వ్యాధులు రాకుండా అడ్డుకుంటుంది. కఫం ఉత్పత్తిని తగ్గిస్తుంది. ఛాతీపై ఒత్తిడి పడకుండా అడ్డుకుంటుంది. ఇంగువ వల్ల పొడి దగ్గు, శ్వాస నాళాలు వాచిపోవడం, ఉబ్బసం వంటి వ్యాధులు కూడా రాకుండా ఉంటాయి. కాబట్టి వేసవిలో కచ్చితంగా మజ్జిగలో చిటికెడు ఇంగువ, పుదీనా.. మేము చెప్పిన పద్ధతుల్లో వేసి తాగి చూడండి. శరీరానికీ, మనసుకు ఎంతో హాయిగా అనిపిస్తుంది.

**గమనిక:**
అధ్యయనాలు, హెల్త్ జర్నల్స్ నుంచి సేకరించిన సమాచారాన్ని మీ కోసం ఇక్కడ అందిస్తున్నాం. ఇది కేవలం సమాచారం మాత్రమే. ఇది వైద్యానికి లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. ఆరోగ్యానికి సంబంధించి సందేహాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించండి.

## మార్కెట్

## మార్చి 13 నుంచి 16 వరకు బ్యాంకులకు వరుస సెలవులు..

హోలీ పండుగ, రెండవ శనివారం కారణంగా బ్యాంకులు వరుసగా నాలుగు రోజులు మూసి ఉండనున్నాయి. మార్చి 13 నుండి 16వ తేదీ వరకు వరుసగా బ్యాంకులకు సెలవులు రానున్నాయి. ముఖ్యంగా బ్యాంకు సెలవులు బ్యాంకు నుండి బ్యాంకుకు మారుతూ ఉంటాయి. అలాగే కొన్నిసార్లు రాష్ట్రాన్ని బట్టి ప్రభుత్వ సెలవులతో తేడా ఉండవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి నెలా బ్యాంకు సెలవుల జాబితాను నిర్ణయిస్తుంది. మీరు ఆర్థిక లావాదేవీలు నిర్వహించబోతున్నట్లయితే బ్యాంకులకు ఉండే సెలవుల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. మార్చి 13: మార్చి 13న హోలికా దహన్/అట్టుకల్ పొంగళ కారణంగా బ్యాంకులకు సెలవు. డెహ్రాడూన్, కాన్పూర్, లక్నో, రాంచీ, తిరువనంతపురం వంటి నగరాల్లో శాఖలు మూసి ఉంటాయి.మార్చి 14: రంగుల పండుగ హోలీ వేడుకల కారణంగా మార్చి 14న చాలా నగరాల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. బ్యాంకులు మూసివేయబడే నగరాల్లో అహ్మదాబాద్, ఐజ్వాల్, బేలాపూర్, భోపాల్, చండీగఢ్, డెహ్రాడూన్, గ్యాంగ్‌టక్, గౌహతి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఇటానగర్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పనాజీ, పాట్నా, రాయ్‌పూర్, రాంచీ, షిల్లాంగ్, సిమ్లా, శ్రీనగర్ ఉన్నాయి. మార్చి 15: మార్చి 15 రెండవ శనివారం. పైన పేర్కొన్న బ్యాంకు సెలవులతో పాటు ప్రతి నెలా రెండవ, నాల్గవ శనివారాల్లో బ్యాంకులు మూసి ఉంటాయి. ఐదు శనివారాలు ఉన్న నెలలోని ఐదవ శనివారం బ్యాంకులకు పని దినం. గతంలో బ్యాంకులు శనివారాల్లో సగం రోజు మాత్రమే తెరిచి ఉండేవి. మార్చి 16: భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు అన్ని ఆదివారాలు బ్యాంకు సెలవులు. భారతదేశంలో 2025 లో బ్యాంకు సెలవులు రాష్ట్రం నుండి రాష్ట్రానికి, నగరం నుండి నగరానికి మారుతూ ఉంటాయి. అయితే 2025 సంవత్సరంలో దేశవ్యాప్తంగా వర్తించే అనేక ప్రభుత్వ సెలవులు ఉన్నాయి. ఈ సెలవుల్లో కొన్ని గణతంత్ర దినోత్సవం (జనవరి 26), స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 15), గాంధీ జయంతి (అక్టోబర్ 2) ఉన్నాయి. వీటితో పాటు దీపావళి, దసరా, క్రిస్మస్, ఈద్, గురునానక్ జయంతి, గుడ్ ఫ్రైడే, గణేష్ చతుర్థి, బుద్ధ పూర్ణిమ వంటి ముఖ్యమైన మతపరమైన పండుగ సెలవులు కూడా ఉన్నాయి. హోలీని సంస్కృతంలో హోలిక దహన్ అని అనువదిస్తుంటారు. ఇది ఒక హిందూ పండుగ. దీనిలో హోలిక అనే రాక్షసిని దహనం చేయడానికి భోగి మంటలు వెలిగిస్తారు. ఈ ఆచారం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. ఇది వసంత ఋతువును జరుపుకునే రంగుల పండుగ అయిన హోలీకి ముందు జరుగుతుంది.




# చివరి గంటలో లాభాలు ఆవిరి..!

**నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!**

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. అన్నిరంగాల్లో అమ్మకాలు కనిపించాయి. ఉదయం మార్కెట్లు లాభాల్లో మొదలైనా.. చివరి సెషన్‌లో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం.. 74,474.98 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత అదే ఉత్సాహం మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 74,741.25 గరిష్ఠానికి చేరుకుంది. అయితే, చివరి సెషన్‌లో లాభాల స్వీకరణకు దిగడంతో ఒక్కసారిగా మార్కెట్లు కుదేలయ్యాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 74,022.24పాయింట కనిష్ఠానికి పడిపోయింది. చివరకు 217.41 పాయింట్లు తగ్గి.. 74,115.17 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 92.20 పాయింట్లు తగ్గి.. 22,460.30 వద్ద ముగిసింది. మొదటి అర్ధభాగంలో నిఫ్టీ 22,650 పాయింట్ల మార్క్‌ను దాటడంతో లాభాలను ఆర్జించింది. కానీ, చివరి గంటలో లాభాలన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, ఓఎన్‌జీసీ, ఐషర్ మోటార్స్, బజాజ్ ఆటో నిఫ్టీలో ప్రధాన నష్టాలను



చవిచూశాయి. పవర్ గ్రిడ్ కార్ప్, హెచ్‌యూఎల్, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ లైఫ్, నెస్లే ఇండియా లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.5 శాతం తగ్గింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.1 శాతం పతనమైంది. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మెటల్, క్యాపిటల్ గూడ్స్, ఆయిల్, గ్యాస్, రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంక్ ఒకటి నుంచి రెండుశాతం క్షీణించాయి.

వేదాంత్ ఫ్యాషన్స్, కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఆస్ట్రల్, షాపర్స్ స్టాప్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఈకేఐ ఎనర్జీ, శివ సిమెంట్, పీఎన్‌బీ గిల్ట్స్ తదితర 120కి పైగా స్టాక్‌లు బీఎస్ఈలో 52 వారాల కనిష్ఠానికి పడిపోయాయి.

# టాటా నుండి త్వరలో మరో కొత్త కారు..

టాటా మోటార్స్ ఆల్ట్రోజ్ అత్యంత సురక్షితమైన కార్లలో ఒకటి. కొన్ని నెలల క్రితం వరకు ఈ కారు అమ్మకాలు చాలా బాగున్నాయి. అయితే, ఇటీవలి నెలల్లో ఆల్ట్రోజ్ అమ్మకాల గణాంకాలు బాగా లేనందున, టాటా మోటార్స్ ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్‌ను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోంది. అందులో భాగంగా డిజైన్ దశలో ఉన్న కొత్త ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ కారును పరీక్షించి, ప్రజా రహదారులపై నడిపారు. టాటా మోటార్స్ త్వరలో తన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ కారు ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను విడుదల చేయనున్నట్లు కూడా సమాచారం. కంపెనీ ఈ కారును తొలిసారిగా 2020లో ఆవిష్కరించింది. దీని తర్వాత 2022లో DCT వేరియంట్, 2023లో iCNG, 2024లో రేసర్ వెర్షన్ వచ్చాయి. ఈ హ్యాచ్‌బ్యాక్ 5 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. అందుకే ఇప్పుడు దాని ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 2025 టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ ఇటీవలే భారతీయ రోడ్లపై పరీక్షిస్తున్నట్లు కనిపించింది. ఈ ఫేస్‌లిఫ్టెడ్ వెర్షన్‌లో ఎలాంటి మార్పులు కనిపిస్తాయో చూద్దాం. ఫేస్‌లిఫ్టెడ్ వెర్షన్ కొన్ని ఫోటోలు వైరల్ అయ్యాయి. ఇందులో కొత్త ఫ్రంట్ బంపర్ ఉంది. అప్‌డేట్ చేసిన మోడల్ ఫాగ్ ల్యాంప్ హౌసింగ్ క్రింద నిలువు మడత కలిగి ఉంది. టెయిల్ లాంప్స్, ఇండికేటర్లు LED ఎలిమెంట్లను కలిగి ఉంటాయి. మంచి ఇంటీరియర్‌ని అందించింది. ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌లో పెద్ద ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌ను చూడవచ్చు. కొత్త సీట్ అప్హోల్స్టరీ, డోర్ ట్రిమ్‌తో కూడా అందించవచ్చు. ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ ఉన్నత వేరియంట్లు వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లను అందించవచ్చు. ఇది ప్రస్తుతం ఆల్ట్రోజ్ రేసర్‌కు ప్రత్యేకమైనది.



**ఇంజిన్-గేర్‌బాక్స్ కాంబో:**
ఇంజిన్‌లో ఎటువంటి మార్పులు ఉండవు. కొత్త టాటా ఆల్ట్రోజ్ 88 hp శక్తిని ఉత్పత్తి చేసే 1.2-లీటర్ 4-సిలిండర్ ఇంజిన్‌తో లభిస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో జత చేయబడింది. ఆల్ట్రోజ్ CNG వెర్షన్ 1.5-లీటర్ డీజిల్ ఇంజన్ ఎంపికతో అమ్మకానికి ఉంది. ఆల్ట్రోజ్ రేసర్ 120 హెచ్‌పి, 1.2-లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో 6-స్పీడ్ ట్రాన్స్‌మిషన్‌తో జత చేసింది. దీనిని ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్‌తో పంచుకుంటుంది. ఈ కారు ఒకసారి విడుదలైతే, మారుతి బాలెనో, హ్యుందాయ్ i20, కొన్ని ఇతర హ్యాచ్‌బ్యాక్‌లకు పోటీగా ఉంటుందని చెబుతున్నారు. టాటా మోటార్స్ పంచ్ ఫేస్‌లిఫ్ట్ మోడల్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈసారి కొత్త అంపైర్‌లో చాలా పెద్ద మార్పులు కనిపిస్తాయి. నివేదికల ప్రకారం, కొత్త ఫేస్‌లిఫ్టెడ్ పంచ్ ఇంజిన్‌లో ఎటువంటి మార్పులు ఉండవు. ప్రస్తుత మోడల్‌లో 1.2-లీటర్ మూడు సిలిండర్ల పెట్రోల్ ఇంజిన్ అమర్చబడి ఉంది, ఇది కొత్త మోడల్‌కు కూడా అమర్చబడుతుంది. ఫీచర్ల గురించి మాట్లాడుకుంటే, పంచ్ ఫేస్‌లిఫ్ట్‌లో 10.25-మీటర్ల కన్సోల్ మరియు ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఎయిర్ ప్యూరిఫైయర్, వెంటిలేటెడ్ సీట్లు, ఆటో AC, క్రూయిజ్ కంట్రోల్ మరియు సన్‌రూఫ్ వంటి ఫీచర్లు ఉంటాయి. భద్రత పరంగా, ఇందులో 6 ఎయిర్‌బ్యాగులు, 360-డిగ్రీ కెమెరా ఉంటాయి. దీని ధర ప్రస్తుత మోడల్ కంటే రూ. 20,000 ఎక్కువ. ఇది ఎంతైనా పెరగవచ్చు.



## పన్ను తగ్గింపులు అడగొద్దు..

పన్ను తగ్గింపులు కోరవద్దని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కార్ల పరిశ్రమకు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో రోడ్డు రవాణా, రహదారులశాఖ మంత్రి గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వానికి డబ్బు అవసరమన్నారు. భారత్‌లో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలోపు 9శాతానికి తగ్గుతుందన్నారు. జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని డిమాండ్ చేయొద్దన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని.. పన్నులు తగ్గిస్తే.. మరింత డిమాండ్ చేస్తారన్నారు. ఇది మానవ మస్తత్వం అన్నారు. తాము పన్నులను తగ్గించాలని అనుకుంటున్నామని.. కానీ పన్నులు లేకుండా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయలేదన్నారు. ధనవంతుల నుంచి పన్నులు తీసుకొని పేదలకు ప్రయోజనాలు కల్పించడమే ప్రభుత్వ దార్శనికత అని.. ప్రభుత్వానికి కూడా కొన్ని పరిమితులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు 14-16 శాతంగా ఉందని.. రాబోయే రెండేళ్లలోపు లాజిస్టిక్స్ ఖర్చు 9శాతానికి తగ్గుతుందని హామీ ఇచ్చారు. దాంతో అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత పోటీతత్వాన్ని కలిగి ఉంటామన్నారు. చైనాలో లాజిస్టిక్స్ ఖర్చు 8శాతం ఉండగా.. అమెరికా, యూరోపియన్ దేశాల్లో ఇది 12 శాతం ఉందని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా భారత పరిశ్రమ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. మూలధన పెట్టుబడిని పెంచడం ద్వారా భారతదేశం మరిన్ని ఉద్యోగాలను సృష్టించబోతోందని చెప్పారు. 'మీరంతా సంపద సృష్టికర్తలు మాత్రమే కాదు.. ఉద్యోగ సృష్టికర్తలు'. ఈ స్వర్ణ యుగాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి' అంటూ పిలుపునిచ్చారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు దిగుమతులను తగ్గించి.. ఎగుమతులను పెంచాల్సిన అవసరాన్ని గడ్కరీ నొక్కి చెప్పారు.

## ప్రపంచ వ్యాప్తంగా నిలిచిన ఎక్స్ సేవలు

అమెరికన్ టైకూన్, స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ఆధీనంలోని ప్రముఖ సామాజిక మాధ్యమం ట్విట్టర్ (ఎక్స్) ఇటీవలే మాటిమాటికీ సతాయిస్తోంది. ఏదో ఒక సమస్యతో యూజర్లను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇటీవలే ఎక్స్ సేవల్లో అంతరాయం ఏర్పడటం.. లాగిన్ కాకపోవడం, ట్వీట్స్ మాయం కావడం వంటి సమస్యలు తలెత్తిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి ఎక్స్‌లో ఇలాంటి సమస్యే తలెత్తింది. సోమవారం మధ్యాహ్నం ప్రపంచ వ్యాప్తంగా ఎక్స్ సేవలు నిలిచిపోయాయి. సైట్ ఓపెన్ కావడం లేదు. లాగిన్ అయినా యాక్సిస్ చేయలేక యూజర్లు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వరుసగా పోస్టులు పెడుతున్నారు. దాదాపు అరగంట నుంచి ఎక్స్ సేవలు స్తంభించిపోయినట్లు పేర్కొంటున్నారు. ఎక్స్ సైట్‌ను ఓపెన్ చేయగా.. స్క్రీన్‌పై 'సమ్‌థింగ్ వెంట్ రాంగ్.. ప్లీజ్ ట్రై అగెయిన్' అన్న సందేశం వస్తున్నట్లు తెలిపారు. డౌన్‌డిటెక్టర్ నివేదిక ప్రకారం.. భారత్ లో 2 వేల మంది, అమెరికాలో 18,000, యూకేలో 10,000 మంది ఈ సమస్యను ఎదుర్కొన్నారు. ఎక్స్ అంతరాయానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. చాలా మంది వినియోగదారులు సర్వర్ డౌన్ అయినట్లు ఫిర్యాదు చేశారు. ఈ అంతరాయం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వినియోగదారులు ఒకింత గందరగోళానికి గురయ్యారు.

## భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**మంథని మార్చి 10( నినాదం న్యూస్):**
గ్రీన్ పీల్డ్ నేషనల్ హైవే నిర్మానం లో భూములు కోల్పోతున్నా రైతులకు నష్టపరిహారం చేల్లిచకుండా పనులు ప్రారంబిస్తే రైతుల పక్షాన సహించేది లేదని ముత్తారం మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి హేచ్చరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ మండలం లో లక్కారం సర్వారం మైదంబండ పోతారం కేషన్ పల్లి అడవి శ్రీరాంపూర్ ఓడేడ్ శివారులలో హైవే నిర్మానం లో భూములు కోల్పోతున్నా రైతుల భూమి వ్యవసాయ బావి బోర్లకు పైప్ లైన్లకు చేట్లకు నష్ట పరిహారం చేల్లించాకే పనులు చేపట్టాలని గతం లో అదికార్లకు తేల్చి చేప్పినప్పటికి నష్ట పరిహారం పూర్తి స్థాయిలో చేల్లించకుండ మరో లగచర్లను తలపించేల పనులు మొదలు పేట్టి పంటలు ద్వసం చేసారని అరోపించారు. పరిహారం చేల్లించకుండా అదికారులు కాని కాంట్రక్టర్ లు కాని పంట పోలాలో పనులు నిర్వహిస్తే రైతులతో అడ్డుకుంటామని హేచ్చరించారు

## కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన ఐపీఎస్ విద్యార్థులు

### -అభినందించిన ఐపిఎస్ అధినేతలు మాటేటి కృష్ణప్రియ సంజీవ్




**సుల్తానాబాద్, మార్చి 10(నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు జాతీయ కుంగ్ ఫు కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించారు. ఈనెల 9న పెద్దపల్లి లో జరిగిన మొదటి జాతీయస్థాయి కుంగ్ ఫు, కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు కట విభాగంలో జి హర్షవర్ధన్, జై శ్రీహస్, ఏ తరుణ్, ఏ విశ్వాస్ బంగారు పథకాలు సాధించగా స్పారింగ్, కట విభాగంలో ఎస్ సృజన్, సిహెచ్ సాయి మణిదీప్, కె మైత్ర వరుణ్, ఎం సం చిత్, రజత పథకాలు సాధించారు. ఎల్ రామ్ చ రణ్, పి అభిరామ్, వి శ్రేయాన్ కటా విభాగంలో కాంస్య పథకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిప ల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కనకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భాస్కర్ నాయక్ జన్మదిన వేడుకలు




**ధర్మారం జనవరి 11 ( నినాదం న్యూస్) :**
ఆల్ ఇండియా బంజారా సేవాలాల్ సమితి ఉపాధ్యక్షులు నున్సవత్ భాస్కర్ నాయక్ జన్మదిన వేడుకలు పత్తిపాక ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అనంతరం ఆయనకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నడ నరసింహారెడ్డి మూల సంజీవరెడ్డి బద్దం మోహన్ రెడ్డి, నూన్ సవత్ బాలు నాయక్, హెూటల్ పోచయ్య, కాం పెల్లి గంగయ్య చిలుక ఎల్లయ్య, రాజేష్ నాయక్ కొమరనాయక్, తదితరులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి10(నినాదం న్యూస్):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే వర్ధంతిని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. సావిత్రిబాయి, జ్యోతిభా పూలే విగ్రహాలకు మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురి శ్యామ్ రావు, గ్రామ పటేల్ హన్మంతు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్ రావు మాట్లాడుతూ భారతదేశ విద్యా ఉద్యమం తలపెట్టిన తొలి వీరనారి మనదేశంలో మొట్టమొదటిసారిగా విద్యా పాఠశాలను స్థాపించిన భారతీయ శిరోమణి సావిత్రిబాయి అన్నారు. చీకట్లో మగ్గుతున్న మహిళల స్వేచ్ఛకు పూలదారులు వేసిన వీర వనిత అని కొనియాడారు. మహిళల కనీస హక్కులను కాలరాస్తుంటే, ఉద్యమాలు చేసి ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారన్నారు. అసమానాతలను అధిగమించి, సామరస్యతను నెలకొల్పిన మహిళా మూర్తి సావిత్రి బాయి పూలే అని అన్నారు. స్త్రీల అభ్యున్నతికి పాటు పడ్డ మహిళా చైతన్య దీపిక, స్త్రీ జాతికే ఆణిముత్యం సావిత్రి బాయి పూలే అన్నారు. భావితరాల స్త్రీమూర్తులకు ఆదర్శ మహిళాగా ఉందన్నారు. మొదటి ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే అన్నారు. సావిత్రి బాయి పూలే ఆదర్శాలను అనుసరించాలని ఆశయాలను సాధించాలని మాలి సంఘం నాయకులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుర్లె శ్రీనివాస్, గ్రామ పటేల్ వశాకే హన్మంతు, గ్రామ పెద్దలు రామయ్య, శ్రీనివాస్, రిటైర్మెంట్ ఉద్యోగులు, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

## మహాబోధి బుద్ధ విహార్‌ను బౌద్ధ బిక్షులకు అప్పగించాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 10(నినాదం న్యూస్):**
బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయలో మహ భోగి బుద్ధ విహార్ ను బ్రాహ్మణ కబంధ కష్టాల నుండి విముక్తి చేసి బౌద్ధ బిక్షులకు అప్పగించాలని బౌద్ధ సమాజ్ సంగ్ సిర్పూర్ తాలూకా నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కౌటాల తహసిల్దార్ పుష్పలతకు వినతి పత్రం అందజేశారు. బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయలో ఉన్న బౌద్ధ విహార్ ను 1949 సంవత్సరంలో చట్టం చేసి బౌద్ధ భిక్షుల ఆదీనములో ఉన్న బౌద్ధ విహార్ ను బ్రాహ్మణులకు అప్పగించారు. 2500 సంవత్సరాల నుండి బౌద్ధ భిక్షువుల ఆధీనంలో ఉందనీ, అశోక చక్రవర్తి కాలంలో నిర్మించిన అనేక బౌద్ధ విహార్లలో ఇది కూడా ఒకటి అని తెలిపారు. బీహార్ రాష్ట్రంలో నిర్మించిన అతిపెద్ద మహాబోధి బౌద్ధ విహారును బౌద్ధ బిక్షులకు అప్పగించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు బసర్కార్ విశ్వనాథ్, కౌటాల మండలం అధ్యక్షుడు బండురావ్ ఫుల్ జలే, ఉపాధ్యక్షులు ఏమాజీ కర్మన్కార్, గోమాజీ రావుడే, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లే ఔట్‌లను ఎల్ఆర్ఎస్ లేకుండా రిజిస్ట్రేషన్ చేయవద్దు

- మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్, ఓపెన్ స్పేస్ ఫీజు చెల్లిస్తే 25% రాయితీ
- సబ్ రిజిస్టర్ ల వద్ద ఎల్.ఆర్.ఎస్, కింద నూతన లేఔట్ దరఖాస్తు చేసుకోవాలి
- ఎల్.ఆర్.ఎస్.పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి, మార్చి 10 (నినాదం న్యూస్)**
ఎల్.ఆర్.ఎస్ కాకుండా అక్రమ లేఅవుట్ లలోని ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయవద్దని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఎల్.ఆర్.ఎస్.పై అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ.తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లే ఔట్ క్రమబద్ధీకరణ 2020 పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి ఫీజు తో పాటు ఓపెన్ స్పేస్ చార్జిలను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. ఆగస్టు 26,2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని,సబ్ రిజిస్టర్ ద్వారా 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లు ఎల్.ఆర్.ఎస్,కోసం నూతన దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు.క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు,నిర్మాణాలకు అనుమతించడం ఉండదని,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని అన్నారు.మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు. క్రమబద్ధీకరణ చేయని అక్రమ లే ఔట్ లలోని ప్లాట్లను ఎట్టి పరిస్థితులలో రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నిషేధిత జాబితాలో లేని,బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్లకు ఆటోమేటిక్ గా ఎల్.ఆర్.ఎస్.కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువులు నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ, నీటిపారుదల శాఖ అనుమతులు తప్పని సరిగా చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్,అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90% రిఫండ్ అవుతుం దని,10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని,ఎల్.ఆర్. ఎస్,ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య,సురేష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్,తహశీల్దార్ లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువ సంకల్ప పౌండేషన్ వారి సేవలు అభినందనీయం





**సుల్తానాబాద్, మార్చి 10 (నినాదం న్యూస్):**
యువ సంకల్ప పౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రా జ్ కుమార్ సేవలు అభినందనీయమని సుల్తానా బాద్ మం డల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య కొ నిఆడారు. సోమవారం సుల్తానాబాద్ మండలం తొగర్రాయి, రేగడి మద్దికుంట, కనుకుల గ్రామాల లోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువు తున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ తో కలిసి పరీక్ష పాడ్స్,పెన్నులను అంద జేశారు. అనంతరం ఆయ నమాట్లాడుతూ, యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో చాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందులో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ప్యాడ్లు అందజేయడం అభినందనియమ నిఅన్నారు. ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులుపరీక్షప్యాడ్సీసకుంటు న్నామంటే భవిష్యత్తులో మనం ఇచ్చే స్థాయికి ఎ దగాలన్నారు. భవిష్యత్తులో పదిమందికి సాయ సహకారాలు అందించాలని మా ఫౌండేషన్ యొ క్క ముఖ్య లక్ష్యమని సేవే మార్గం సేవే లక్ష్యంగా ఈ యువ సంకల్ప ఫౌండేషన్ స్థాపించడం జరిగిం దని గత 26 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌం డేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్, ఎలగం దుల మల్లేశం,తూడి రామస్వామి, రమేష్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు లింగయ్య , రాధ స్వామి,ఉమ రాణి, శ్రీగిరి తిరుప తి,శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు
- పరీక్షల కోసం 41 పరీక్షా కేంద్రాల ఏర్పాటు



**పెద్దపల్లి,మార్చి10(నినాదం న్యూస్):**
జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టరేట్ సి.విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్ జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సి. విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి తో కలిసి సమీకృత కలెక్టరేట్ లో 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ సి.విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్,జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి మాట్లాడుతూ,మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10 వ తరగతి పరీక్షల ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.10 వ తరగతి పరీక్షలకు హాజరయ్యే సుమారు 7 వేల మంది విద్యార్థుల కోసం 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని,పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్,పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు,కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారు లను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో ఆర్టీసి, విద్యుత్,పంచాయతీ,మునిసిపల్, పోస్టల్,ట్రెజరీ, సంబంధిత ఇతర శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా 2 డీ ఎకో సేవలు

- కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రియాంకను నియమించిన కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, మార్చి10(నినాదం న్యూస్):**
జిల్లాలోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో పేషెంట్స్ కు ఉచితంగా 2 డీ ఎకో సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో క్లినికల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దపల్లిలోని మాతా శశి ఆసుపత్రిలో డా.ప్రియాంక ఎం.బి.బి.ఎస్,డిప్ కార్డ్ క్లినికల్ కార్డియాలజిస్ట్ ను రిక్రూట్ చేసుకున్నారు.ఆసుపత్రిలోని అన్ని రకాల పేషంట్ల కు ఉచితంగా 2 డీ ఎకో సేవలు అందించ బడుతాయని తెలిపారు.గర్భిణీ స్త్రీలకు,ఆర్థో పేషెంట్లకు,జనరల్ సర్జరీ పేషెంట్లకు,ఏ ఇతర పేషంట్లకైనా ఇక నుంచి 2 డీ ఎకో సేవలు నిర్వహించబడతాయని,2 డీ ఎక్కువ వల్ల ఆపరేషన్ చేసినప్పుడు పేషంట్లకు సేఫ్టీ ప్రమాణాలు పెరుగుతాయని, అవసరమైన రోగులు ఈ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి



**ధర్మారం మార్చి 11 ( నినాదం న్యూస్):**
మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ శెట్టిఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ధర్మారం తహసిల్దార్ ఎండి వకీల్, ఎంపీడీవో ఐ. ప్రవీణ్ కుమార్, మండల వైద్యాధికారి నార్ల అనుదీప్, ఈరోజు ప్రారంభించారు. సుమారు 155 మంది పరీక్షలు చేసుకోగా తొలి విడతగా ఆపరేషన్ నిమిత్తం 47 కరీంనగర్ రేకుర్తి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను తాహసిల్దార్ ఎండి వకీల్ కొనియాడారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రేకుర్తి కంటి ఆసుపత్రి ఎందరో నిరుపేదలకు కంటిచూపును ప్రసాదించి అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎం రమేష్, పంచాయతీ సెక్రటరీ రవికుమార్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి, రిజనల్ చైర్మన్ తన్నీరు రాజేందర్, జోన్ చైర్మన్ కామని శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ చీఫ్ కోఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి, రిజనల్ సెక్రటరీ పుచ్చకాయల మునీందర్ రెడ్డి, క్లబ్ కార్యదర్శి ఎండి ముజాయిదు, కోశాధికారి కట్ట రమేష్, వైస్ ప్రెసిడెంట్ ఇప్ప మల్లేశం, సభ్యులు కడారి కుమార్, అక్కినపల్లి చంద్రయ్య, సామల సత్యనారాయణ,నాడెం శ్రీనివాస్,ఉప్పలంచ దయనందు మరియు ఏఎన్ఎం ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎంపీడీవో కార్యాలయంలో వికలాంగుల అభ్యర్థుల ఎంపిక


**చౌటుప్పల్, మార్చి 10 (నినాదం న్యూస్):**
ఈ నెల 11న మంగళవారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో వికలాంగుల అభ్యర్థుల ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో బి.సందీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వికలాంగులు తమ వెంట విద్యార్హత, కులం, ఆదాయం దృవపత్రాలతోపాటు వికలాంగత్వం, ఆధార్‌కార్డు, రేషన్ కార్డులతో హాజరు కావాలని కోరారు.

## నాపై అసత్య ఆరోపణలు సరికాదు

### - ట్రాన్స్ కో ఏ.డీ.ఈ సుధాకర్

**మంగపేట, మార్చి 10 ( నినాదం న్యూస్ ) :**
తనపై ఓ యూ ట్యూబ్ చానల్, సోషల్ మీడియాలో కావాలని కొందరు చేస్తున్న అసత్య ఆరోపణలు సరికాదని ట్రాన్స్ కో ఏటూరునాగారం ఏ.డీ.ఈ వి.సుధాకర్ అన్నారు. మండల కేంద్రమైన మంగపేటలోని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రాన్స్ కో ఏటూరునాగారం ఏ.డీ.ఈ వి.సుధాకర్ మాట్లాడుతూ తాను 2023 జూన్ 8వ తేది నుండి విధులు నిర్వహిస్తున్నానని , ఏటూరునాగారంలోని ఆకులవారి ఘనపురంలో నివాసం ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తనకు నిర్దేశించిన విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నానని అన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**చెన్నూర్ మార్స్ 10 ( నినాదం న్యూస్ ):**
సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా.. చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు చెన్నూర్ పట్టణం లోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు..విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి చదువుకునేలాగా ప్రోత్సహించిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి దిక్సూచి అని కొనియాడారు..మహిళల హక్కుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు..మహిళలు చదువుకోవాలని మాలహిళల కు చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. .ఆమె తీసుకువచ్చిన సంస్కరణల ను స్మరిస్తూ ఆమెను కొనియాడారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే వర్ధంతి



**చెన్నూర్ మార్చి 10 (నినాదం న్యూస్):**
చెన్నూరు లో సావిత్రి బాయి పులే వర్దండి వేడుకలు ఘనంగా నిర్వహించిన బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఈ సందర్బంగా మాట్లాడుతూ పులే సావిత్రి బాయి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బి ఆర్ ఎస్ నాయకులూ మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా విద్యవంతురాలు సావిత్రి బాయి మహిళల అభ్యున్నతి కోసం వారికి విద్యను అందించేందుకు ఆనేక ఒడిదొడుకులు, అవమానాలను బరించి మహిళలకు విద్యను బోధించిన సరస్వతి అనికొనియాడి నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్ బి ఆర్ఎస్ నాయకులు రామ్ల లల్ సాధన బోయిన కృష్ణ మాజీ కౌన్సిలర్ లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లాకు అరుదైన గౌరవం

**రాణి రుద్రమదేవి జాతీయ అవార్డు ఎంపికైన ఆక్స్ఫర్డ్ చైర్మన్**

**వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా అందుకున్న అవార్డు, ప్రశంస పత్రాలు**

**భూపాలపల్లి, మార్చి10 (నినాదం న్యూస్):** భూపాలపల్లి జిల్లాకు అరుదైన గౌరవం లభించింది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్, సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధరంగాల్లో రాణిస్తున్న 30 మంది మహిళామణులను రాణి రుద్రమదేవి జాతీయ అవార్డును ప్రకటించారు. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లా నుంచి ఏకైకంగా ఆక్స్ఫర్డ్ పాఠశాల చైర్మన్ సంగీత-కరణ్ రాణి రుద్రమదేవి అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం వరంగల్ నగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల దేవి చేతుల



మీదుగా సంగీత కరణ్‌లు అవార్డు, ప్రశంసా పత్రాలను అందుకు న్నారు. 2013లో ఆక్స్ఫర్డ్ పాఠశాలను స్థాపించి భూపాలపల్లి పరిసర ప్రాంతాల పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థికపరిస్థితులకు అను గుణంగా నాణ్యమైన విద్యను అను భవజ్ఞులైన అధ్యాప కులచే అందిస్తున్నారు. వీటితోపాటు క్రీడారంగంలో సైతం విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిలో మానసికొల్లాసాన్ని నింపుతున్నందుకుగాను ఈఅవార్డును ఇస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. కాగా ఈఅవార్డు రావడం పట్ల వివిధ పాఠశాలల చైర్మన్లు అధ్యాపక బృందా వనం హర్షం వ్యక్తం చేయగా ఆక్స్ఫర్డ్ పాఠశాల కరస్పాం డెంట్ కరుణాకర్ డైరెక్టర్ శ్రీనివాస్, అధ్యాపక బృందం ఆక్స్ఫర్డ్ అధ్యాపకుల అవార్డు గ్రహీత సంగీత కరణ్‌లను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## ప్రజలు గౌరవించేలా సమర్థవంతంగా పనిచేయండి

**ఎస్పీ కిరణ్ ఖరే**



**భూపాలపల్లి, మార్చి 10 (నినాదం న్యూస్):** పోలీస్ వ్యవస్థను ప్రజలు గౌరవించేలా సేవ లు అందించేందుకు కృషి చేయాలని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 22 మంది ఫిర్యా దుదారుల పిటిషన్ లను స్వీకరించి ఆయా పోలీస్‌స్టేషన్ అధికా రులతో ఫోన్‌ద్వారా మాట్లాడారు. సామాన్య ప్రజలకు పోలీసులు అండగా ఉండాలని, వారితో స్నేహభావంతో మెలు గుతూ వారి పిర్యాదులను స్వీకరించి సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పి ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు కనబడినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, సంఘవ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, పోలీసులకు తెలుపాలని ఎస్పి పేర్కొన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తాం

**వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్**

**వరంగల్ బ్యూరో,(నినాదం న్యూస్):** నిరంతరం సేవలందిస్తూ ప్రజలకు అందుబాటులో వుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. రాష్ట్ర ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనరేట్ కార్యాలయం నకు చేరుకున్న నూతన పోలీస్ కమిష నర్‌కు డిసిపిలు, అదనపు డిసిపిలు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసు గౌరవవందనం స్వీకరించిన అనంతరం నూతన పోలీస్ కమిష నర్‌గా పూర్వ సిపి అంబర్ కిషోర్ ఝా నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా



సమావే శంలో నూతన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిష నరేట్ పరిధిలో వంద శాతం శాంతి భద్రతలను కాపాడుతా మని, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు ప్రజల కొసం పనిచేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో డీసీపీలు



షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ఏఎస్పీ చైతన్య, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ తోపాటు వరంగల్ పోలీస్ కమిష నరేట్ చెందిన ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది వున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి, మార్చి10 (నినాదం):** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత జిల్లా అధికారు లను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. సుల్తానా బాద్ మండలం చిన్న బొంకూర్ గ్రామానికి చెందిన బి.సతీష్ ఎంపీడీవో, కార్యాలయంలో ఒక రూమ్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండం మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన బి.సరిత తమ గ్రామం ఆర్ఎఫ్‌సిఎల్ ముప్పు గ్రామమని,సింగరేణి ఆర్జి 2 ఓపెన్ కాస్ట్ మైనింగ్ పక్కనే ఉంటుందని, తాను డీగ్రి బిఎస్సి,పిజిడిసిఏ చేశానని, తనకు ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు




చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారిక రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన బొంకూరి ప్రవీణ్ తమ కాలనీలో మురుగు నీరు నిలిచిపోయి దుర్వాసన వస్తుందని, మురుగునీరు రాకుండా చేసి ఈగల, దోమల నుండి దుర్గంధం నుండి విముక్తి కలిగిం చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్‌కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# రష్మికకు మద్దతుగా కొడవ

Rashmika Mandanna

కొడవ హక్కుల పరిరక్షణ సంస్థ కొడవ నేషనల్ కౌన్సిల్ నటి రష్మిక మందన్న భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కొనసాగుతున్న రాజకీయ వివాదాల మధ్య ఆమెకు భద్రత కల్పించాలని కేంద్ర, కర్ణాటక హోం మంత్రులను కోరింది. నటి రష్మిక మందన్న కర్ణాటకలోని కొడవ కమ్యూనిటీకి చెందినవారు. ఆమె బేస్ కొడగు ప్రాంతం. ఆమె కొడవ వారసత్వం కారణంగా నటిని అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ నటిపై తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ అభ్యర్థన చేసింది. రష్మిక కృషి, ప్రతిభతో గొప్ప పేరు తెచ్చుకుంది. కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఆమెను అనవసరమైన రాజకీయ చర్చల్లోకి లాగుతున్నారని అధ్యక్షుడు నందినేర్వండ నాచప్ప ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమెను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఆమె ఎదుగుదలకు.. రాజకీయాలతో సంబంధం లేదని.. ఆమెను రాజకీయ నా యకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొందరు వ్యక్తులు, కళాత్మక స్వేచ్ఛ గురించి తెలియక, ఆమెను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలోని మాండ్య నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గనిగ.. రష్మిక కన్నడ చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేసి బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరు కావడానికి నిరాకరించారని ఆరోపిస్తున్నారు. ఆమె 2010లో కన్నడ చిత్రం కిరిక్ పార్టీలో ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసిందని.. కానీ ఇప్పుడు ఎన్ని ఆహ్వానాలు ఇస్తున్నా ఆమె కర్ణాటకను సందర్శించడానికి నిరాకరిస్తుందని చెబుతున్నారు. రష్మికను ఒక కార్యక్రమానికి ఆహ్వానిస్తే కర్నాటక ఎక్కడ ఉందని అడిగిందని, ఆమెకు సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రష్మికపై ఎమ్మెల్యే రవి విమర్శల నేపథ్యంతో వెంటనే భద్రత కల్పించాలని



కోరారు నాచప్ప. రష్మిక ఇప్పటివరకు ఈ వివాదంపై ఎలాంటి స్పందన ఇవ్వలేదు. అయితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమెకు మద్దతుగా అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు.



Varalaxmi Sarathkumar

## రూ.2500 కోసం డ్యాన్స్ చేసిన బ్యూటీ..

కోలీవుడ్ ఇండస్ట్రీ తండ్రి స్టార్ హీరో. ఇప్పటివరకు అనేక చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తండ్రి బాటలోనే సినీప్రయాణం స్టార్ట్ చేసింది కూతురు. కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. కానీ ఆ తర్వాత ఊహించని విధంగా పవల్ ఫుల్ విలన్‌గా మారి సత్తా చాటుతుంది. ప్రస్తుతం కోట్లాకు యజమానిగా మారిన ఆమె.. ఒకప్పుడు రూ.2500 కోసం రోడ్డుపై డ్యాన్స్ చేసింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తమిళ్ స్టార్ బ్యూటీ వరలక్ష్మి శరత్ కుమార్. స్టార్ హీరో శరత్ కుమార్ కూతురే ఆమె. తండ్రి సపోర్ట్ లేకుండానే సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి సెపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. నయనతార భర్త విఘ్నేశ్ దర్శకత్వం వహించిన పోడా పోడి సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది వరలక్ష్మి శరత్ కుమార్. ఆ తర్వాత తమిళంలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. అయితే నటిగా ప్రశంసలు అందుకున్నప్పటికీ ఆఫర్స్ మాత్రం రాలేదు. దీంతో కొన్నాళ్లు సైలెంట్ అయిన ఆమె.. తర్వాత విలన్ పాత్రతో రీఎంట్రీ ఇచ్చింది. ముఖ్యంగా తెలుగులో విలన్ పాత్రలతోనే ఫేమస్ అయ్యింది. తెలుగు, తమిళం, మల యాళం, కన్నడ భాషలలో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంటుం ది. ఇటీవలే తన స్నేహితుడు నికోలాయ్ సచ్ దేవ్ ను ప్రేమించి పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల ఓ డ్యాన్స్ షోలో తన భర్తతో కలిసి పాల్గొంది వరలక్ష్మి.ఆ షోలో ముగ్గురు పిల్లల తల్లి డ్యాన్స్ చేయడం చూసి ఆశ్చర్య పోయింది. ఈ క్రమంలోనే ఆమె మాట్లుడుతూ.. తాను ఇప్పటివరకు ఎవరికీ చెప్పని రహస్యాన్ని చెబుతానని తెలిపింది. గతంలో తాను రోడ్డు పైనే డ్యాన్స్ చేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపింది. రూ.2500 కోసం ఫస్ట్ టైం ఓ షో కోసం రోడ్డు మీద డ్యాన్స్ చేశానని తెలిపింది. రోడ్స్ మీద డ్యాన్స్ చేయడం ఎవరూ తప్పుగా భావించవద్దని తెలిపింది.



Priya Prakash Varrier

## అవకాశాలు తగ్గాయి

**యాడ్స్‌తోనే సంపాదిస్తున్నా : ప్రకాష్‌వారియర్**

నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమస్ అయ్యింది.తర్వాత సినీరంగంలోకి నటిగా ఎంట్రీ ఇచ్చింది. కథానాయికగా ఆమె నటించిన ఫస్ట్ మూవీ సంచలన విజయం సాధించింది. ముఖ్యంగా అందులో ఆమె కనిపించిన సీన్స్ సోషల్ మీడియాలో ఓరేంజ్‌లో దూసుకుపో యాయి. కట్ చేస్తే.. స్టార్ హీరోయిన్‌గా క్రేజ్ సొంతం చేసుకుంది. కానీ అందం, అభినయం కట్టిపడేసినే ఈ బ్యూటీకి అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో నెమ్మదిగా అవకాశాలు తగ్గిపోయాయి. కానీ సోషల్ మీడియాలో గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆ బ్యూటీ మాట్లాడుతూ.. తనకు ఎవరూ అవకాశాలు ఇవ్వడం లేదని.. కానీ తాను మాత్రం సోషల్ మీడియా పేజీల ద్వారా ఆదాయం సంపాదిస్తున్నానని తెలిపింది హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒకే ఒక్క సినిమాతో మలయాళీ ప్రేక్షకుల హృదయాలను దోచుకున్న నటి ప్రియా ప్రకాష్ వారియర్. ఒమర్ లులు దర్శకత్వం వహించిన ఒరు అదార్ లవ్ చిత్రంలోని ఒక పాటలో కన్నుగీటుతూ కనిపించి ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. అలాగే మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుంది. ఒక్క రోజులోనే లక్షలాది మంది ఆ నటిని ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలోఅయ్యారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటనలు, ప్రమోషన్ ద్వారా దృష్టిని ఆకర్షించింది. దీనివల్ల స్టార్‌కు మంచి ఆదాయం వచ్చింది. ఆస్టార్ స్వయంగా బహిరంగంగా చెప్పడంతో ఇప్పుడు అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా లేకపోయినా బ్రాండ్ల నుండి ప్రకటనలు వస్తున్నందుకు ఉపశమనం కలిగిస్తోందని తెలిపింది. కానీ తన లక్ష్యం మాత్రం సినిమాల్లో నటించడమే అని తెలిపింది.

## నందినీరెడ్డితో మరోసారి సమంత



సిద్ధార్థ్, సమంత జంటగా గతంలో 'జబర్ దస్త్' మూవీని తెరకెక్కించారు నందినీరెడ్డి. ఆ సిని మా పెద్దంతగా ఆడలేదు. అయితే ఆ తర్వాత వచ్చిన 'ఓ బేబీ' ఘన విజయం సాధించింది. అంతేకాదు... నటీమణులు లక్ష్మీ, సమంతలకు, నాగశౌర్య, తేజ సజ్జా, రావు రమేశ్‌లకు మంచి పేరునూ తెచ్చిపెట్టింది. ఇప్పుడు మరోసారి సమంత నాయికగా తానో సినిమా చేయబో తున్నానని నందినీ రెడ్డి తెలిపింది. నాగచైతన్య నుండి విడిపోయిన తర్వాత కొంతకాలం ఆరోగ్యంపై దృష్టిపెట్టిన సమంత నిదానంగా కోలుకుంది. వెబ్ సీరిస్ లతో జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంటూనే సొంత నిర్మాణ సంస్థనూ స్థాపించింది. తన సొంతబ్యానర్ లో 'మా ఇంటి బంగారం' అనే సినిమాను సమంత నిర్మిస్తోంది.ఈ సినిమా తర్వాత తాను సమంతతో ఓ సినిమా చేయబోతున్నానని వెల్లడించింది. విశేషం ఏమంటే... సమంత, నందినీ రెడ్డి అనుబంధం ఎప్పటి నుండి బలంగా కొనసాగు తోంది. ఆ మధ్య ఆహా ఓటీటీలో సమంత 'సామ్ జామ్' పేరుతో చేసిన టాక్ షోకు నంది రెడ్డి క్రియే టివ్ డైరెక్టర్‌గా వ్యవహరించింది. వెబ్‌సీరిస్ లతో జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంటూనే సొంత నిర్మాణ సంస్థనూ స్థాపించింది. తన సొంతబ్యానర్‌లో 'మా ఇంటి బంగారం'అనే సినిమాను సమంత నిర్మిస్తోంది. ఈ సినిమా తర్వాత తాను సమంతతో ఓసినిమా చేయబోతున్నానని వెల్లడించింది. విశేషం ఏమంటే... సమంత, నందినీ రెడ్డి అనుబంధం ఎప్పటి నుండి బలంగా కొనసా గుతోంది. ఆ మధ్య ఆహా ఓటీటీలో సమంత 'సామ్ జామ్' పేరుతో చేసిన టాక్ షోకు నందినీ రెడ్డి క్రియేటివ్ డైరెక్టర్‌గా వ్యవహరించింది.

## కళ్లలో నీళ్లు తిరిగాయి : థమన్

ఈ యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో యమా బిజీగా ఉన్నాడు. వైవిధ్యమైన మ్యూజిక్ అందిస్తూ.. కొత్త కొత్త సింగర్స్ ను పరిచయం చేస్తున్నారు తమన్. ప్రస్తుతం ఓజీ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు తమన్. ఇక సోషల్ మీడియాలోనూ తమన్ చాలా యాక్టివ్ గా ఉన్నాడు. తమన్ షేర్ చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. "కళ్లల్లో నీళ్లు తిరిగాయి.. మనసంతా సంతోషంతో నిండిపోయింది.. ఇదే ఆనందమంటే" అంటూ ఓ ట్వీట్ చేశారు తమన్.



ఈ వీడియోలో ఓ పెద్దాయన హైవే పక్కన కూర్చొని జండా ఊపుతూ కనిపించాడు. ఓ హోటల్ ముందు కూర్చొని జండా ఊపుతూ.. ఆ హోటల్ కు వచ్చి భోజనం చేయండి అంటూ చెప్తున్నాడు. అంత మండుటెండలో కాళ్లకు చెప్పులు లేకుండా.. అంత కష్టపడుతున్న ఆ పెద్దయనను చూసి అటుగా కారులో వెళ్తున్న ఓ కుర్రాడు మానవత్వం చాటుకున్నాడు. ఇంత ఎండలో కాళ్లకు చెప్పులేకుండా.. కనీసం గొడుకు కూడా లేకుండా ఉన్నావ్ ఏంటి అని అడగ్గా..? ఏం చేయమంటావ్ బాబు.. హోటల్ వాళ్లు గొడుగు కొంటాం అని అన్నారు.. చెప్పులు అయితే రాత్రి కుక్కలు కొరికేశాయ్ అని తెలిపాడు. దాంతో చలించిపోయిన ఆ కుర్రాడు.. ఓ గొడుగు, చెప్పులతో పాటు ఓ జ్యూస్ బాటిల్ కూడా కొనుకొచ్చి ఇచ్చాడు. ఆ కుర్రాడు చూపించిన దయకు చాలా కృతజ్ఞతలు బాబూ అంటూ ఆ కుర్రాడి చేతిని ముద్దాడాడు ఆ పెద్దాయన. ఈ వీడియోను తమన్ షేర్ చేశారు.

## ప్రేమ వ్యాపారంగా మారితే.: తమన్నా



పెళ్లి కాకముందే బెస్ట్ కపుల్స్ అనిపించుకున్నారు తమన్నా, విజయ్‌వర్మ. అయితే.. ఇప్పుడు హటాత్తుగా ఇద్దరూ విడిపోయారనే వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే.. ఈ విషయాన్ని వారు మాత్రం ధృవీకరించలేదు. అయితే.. ఇటీవలే ఓ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ తమన్నా మాట్లాడిన మాటలు.. వారి బ్రేకప్‌కు బలాన్నిస్తున్నాయి. ప్రేమలో స్వేచ్ఛ ఉండాలి. కట్టడి ఉండకూడదు. ప్రేమలో ఎమోషన్స్ ఉండాలి. అంచనాలు ఉండకూడదు. అలా వుంటే అది ప్రేమకాదు. వ్యాపారం అవుతుంది. ఎప్పుడైతే ప్రేమ వ్యాపారంలా మారుతుందో.. అప్పుడు కలిసి ఉండటం కంటే విడిపోవడం బెటర్.' అంటూ స్పందించింది తమన్నా. ఆమె మాటలు విన్న వారంతా బ్రేకప్ విషయంపై ఓ అభిప్రాయానికి వచ్చేస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741